# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 248, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -06 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



## ప్రపంచంలో 3వ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారత్.. నెక్స్ట్ టార్గెట్ అదే!



2

- భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది
- మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది
- నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్

## కొత్త వైరస్‌పై భయాందోళనలు.. ఏపీ ప్రజారోగ్యశాఖ కీలక సూచనలు...




న్యూఢిల్లీ : హెచ్ఎంపీవీ వైరస్.. పూర్తిగా చెప్పాలంటే హ్యూమన్ మెటా న్యూమో వైరస్.. గత కొన్ని రోజులుగా దేశ ప్రజలను ఆందోళన పరుస్తున్న అంశమిది. చైనాలో ఈ వైరస్ కేసులు భారీగా నమోదవుతున్న నేపథ్యంలో.. కరోనా తరహాలో మరో మహమ్మారి తప్పదా అనే ఆందోళన వ్యక్తమవుతోంది. చైనాతో పాటుగా జపాన్‌లోనూ భారీగా కేసులు నమోదవుతున్న వేళ.. ఈ భయం మరింత ఎక్కువైంది. ఇక ఇప్పటికే కొవిడ్ మహమ్మారి విలయ తాండవాన్ని చూసిన దేశం, కేంద్ర ప్రభుత్వం.. మిగతా..2లో

## నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాములు.. లీకేజీ ఆగకపోతే పెను ప్రమాదం తప్పదా..?



హైదరాబాద్ : రెండు తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తున్న నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్ వేలో పలుచోట్ల డ్యామేజ్ అయింది. ఇలా గుంతలు పడడం కలవరం కలిగిస్తోంది. దీంతో స్పిల్ వే పటిష్ఠతపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వాటర్ లీకేజీ ఆందోళన కలిగిస్తోంది. 1వ యూనిట్ డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ నుంచి నీటి లీకేజీ జరుగుతోంది. గతేడాది సెప్టెంబరు 18న మొదటిసారి సన్నటి ధారగా లీకేజీ ప్రారంభమైంది.

# విశాఖ మీద బాబు స్పెషల్ ఫోకస్



- రాజధాని అని వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో చెప్పుకొచ్చింది
- ఇదిలా ఉంటే గతంలో కూడా విశాఖ విషయంలో టీడీపీ ప్రభుత్వం కొంత ఆలోచన
- ఒక విధంగా చెప్పాలీ అంటే విశాఖకు ఇవ్వాల్సిన ప్రయారిటీ ఇస్తోంది
- విశాఖను ఎంతలా అభివృద్ధి చేస్తే అంతలా ఏపీకి ఆర్ధిక వనరులు సమకూరుతా
- విశాఖకు మెట్రో రైలుని తీసుకుని వస్తామని బాబు తాజా పర్యటనలో హామీ ఇచ్చారు

అమరావతి : విశాఖపట్నం ఏపీకి పరిపాలనా రాజధాని అని వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ళ కాలంలో చెప్పుకొచ్చింది. కానీ ఆచరణలో అయితే అది జరగలేదు దానికి న్యాయపరమైన అవరోధాలు అని వైసీపీ నేతలు చెప్పవచ్చు. అయితే విశాఖ రాజధాని అవుతుందని మొదట్లో జనాలు కొంత అనుకూలంగా స్పందించినా ఆ తరువాత మాత్రం ఆసక్తిని చూపించలేదు. / దానికి కారణం ఈ ప్రకటన వెనక నిబద్ధత మిగతా..2లో

**అదే విధంగా విశాఖలో ఎన్నో పరిశ్రమలు కొత్తగా రాబోతున్నాయి. దాంతో విశాఖ దశ తిరుగుతుందని అంటున్నారు. ఏపీకి రాజధానిగా అమరావతిని చేసినా కూడా విశాఖ ప్రాధాన్యత దానికి ఉంటుందని ఈ సిటీ ఏపీలో మరో రాజధానిగా అభివృద్ధి చెందుతుందని కూటమి పాలకులు భరోసా ఇస్తున్నారు అందులో భాగమే అనేక కార్యక్రమాలను తీసుకుని వస్తున్నారు అని అంటున్నారు.**

## కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనల కోసమే మోదీ విశాఖ వస్తున్నారు : మంత్రి నారా లోకేశ్



2లో

- ఈ నెల 8న విశాఖలో ప్రధాని మోదీ పర్యటన
- పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న ప్రధాని
- ఎన్డీయే విజయం తర్వాత తొలిసారి ఏపీకి ప్రధాని
- మోదీకి ఘనంగా స్వాగతం పలుకుతామన్న నారా లోకేశ్

## రికార్డు స్థాయిలో పడిపోయిన ఉష్ణోగ్రతలు.. మరో 3 రోజులు బీభత్సమే



2

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలపై చలిపులి..పంజా విసురుతోంది. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు గజ గజ వణికి పోతున్నారు. పెరిగిన చలి తీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. అయితే.. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాను చలి వణికిస్తోంది.. సంగారెడ్డి జిల్లా జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉంది.. ఇక రాత్రి పూట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి.. మిగతా..2లో

# మొక్కుబడిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం...

- అర్జీల పై నిర్లక్ష్య చూపటం వలన గత మూడు నెలల కాలంలో సమస్యలు
- పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు విముఖత చూపటం లేదు
- ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 1,2,3 అర్జీలు మాత్రమే రావటం గమనార్హం



పొన్నూరు జనవరి 5. జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని పొన్నూరు మండల అధికారులు మొక్కుబడిగా సాగిస్తున్నారు. అధికారులు సమస్యల అర్జీల పై నిర్లక్ష్య చూపటం వలన గత మూడు నెలల కాలంలో సమస్యలు పదిలంగా ఉన్నాయి. మండల అధికార యంత్రాంగం మారి మూడు నెలలు కావస్తున్న పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు విముఖత చూపటం లేదు. పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే పీజిఆర్ఎస్ కార్యక్రమంలో 1,2,3 అర్జీలు మాత్రమే రావటం గమనార్హం. స్థానిక మండల అధికారి సమస్యలపై దృష్టి సారించకపోవడంపై ప్రజలు అర్జీలను ఇచ్చేందుకు ఇష్టపడటం లేదని ఆరోపిస్తున్నారు. ప్రజలు చిన్న,చిన్న సమస్యలపై ఇచ్చే అర్జీల పరిష్కారం కూడా చేయకపోవడంతో మండలంలోని ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమం లో అర్జీలు ఇవ్వాలంటే వెనకడుగు వేస్తున్నారు. గతంలో కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు పదుల సంఖ్యలో అర్జీలు అందించేవారు కానీ మూడు నెలల కాలం నుంచి వారానికి ఐదు అర్జీలు కూడా దాటడం లేదంటే వారి నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని పలువురు పట్టణంలోని ప్రముఖులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను స్థానికంగానే మండల స్థాయి అధికారులు పరిష్కరించేందుకు ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించే కార్యక్రమంలో కూడా కొందరు క్రింది స్థాయి అధికారులు చేతివాటం చూపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పదుల సంఖ్యలో వచ్చిన సమస్యలను అధికారులు ఇట్టే పరిష్కరించే వారు కానీ మూడు నెలల కాలంలో అర్జీలు రాకపోగా వచ్చిన అర్జీలకు పరిష్కారం లేకపోవడం గమనార్హం. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థాయి అధికారులు వీక్షణ కార్యక్రమం ద్వారా అధికారులను ఆదేశిస్తున్న ఆదిశగా మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టకపోవటంపై ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం నిర్వీర్యం అవుతుంది. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అధికారులు మొక్కుబడిగా హాజరై వచ్చామా.. వెళ్ళామా.. అన్న చందనంగా మారింది. మండల స్థాయి అధికారితో మండల అధికారులు సమన్వయం లేకపోవడంతో సమస్యల పరిష్కార వేదిక అభాసపాలవుతుంది. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలలో ఎక్కువగా పట్టాదారు పాసుపుస్తకం, అడంగల్ సమస్యలపై ప్రజలు అందిస్తున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించటం తో పాటు వివిధ కారణాలు చెప్పి సమస్యలను పరిష్కరించటం లేదని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించటం లేదనీ స్థానిక ప్రజాప్రతినిధి దృష్టికి కొందరు తీసుకెళ్లిన అధికారులు నిర్లక్ష్యం వీడటం లేదనిలేదని సవా లక్ష కారణాలు చూపించి సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోకపోవడంతో ప్రభుత్వం ఉద్దేశం నీరుగారిపోతుంది. జిల్లాస్థాయి అధికారులైన కార్యక్రమం పై దృష్టి సారించి స్థానిక అధికారులకు సత్వర ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి నిర్దేశిత సమయంలోనే అనుమతిస్తాం: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



2

- తిరుమలలోని శ్రీవారి ఆలయ మాఢవీధుల్లో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను బీఆర్ నాయుడు పరిశీలించారు
- భక్తులు సంయమనం పాటించి తిరుపతిలో జారీ చేయనున్న ఎస్ఎస్‌డీ టోకెన్లు పొందాలని కోరారు
- గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి వైకుంఠ ఏకాదశికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు

## సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం పెంచేందుకే ఆర్థిక సాయం



2

హైదరాబాద్: సివిల్స్ మెయిన్స్ అర్హులైన ప్రతీ అభ్యర్థి టాప్ ర్యాంక్ తెచ్చుకుని తెలంగాణకు పనిచేయాలని కోరకుంటున్నట్టు సీఎం రేవంత్ తెలిపారు. ఈ క్రమంలో సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం పెంచేందుకే ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. ప్రజాభవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సివిల్స్ మెయిన్స్ పరీక్షకు ఎంపికైన వారికి రూ.లక్ష చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది.

## హైడ్రా దూకుడు.. ఐదంస్తుల అపార్ట్‌మెంట్ నేలమట్టం అలా..

**హైడ్రా.. మళ్లీ దూకుడు మొదలుపెట్టింది**

- ఇప్పటికే హైడ్రా వందలాది కట్టడాలను నేలమట్టం చేసింది
- అలాగే.. ఆయా చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన కట్టడాలను కూల్చింది
- శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన భారీ అపార్ట్‌మెంట్‌ను కూల్చివేసింది



2లో

హైదరాబాద్: హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను కాపాడడమే లక్ష్యంగా తీసుకొచ్చిన హైడ్రా.. మళ్లీ దూకుడు మొదలుపెట్టింది. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక వెంటనే హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఇప్పటికే హైడ్రా వందలాది మిగతా..2లో

## మూడు రోజుల పాటు కుప్పంలో చంద్రబాబు పర్యటన.. స్వర్ణకుప్పం విజన్‌కు శ్రీకారం..!



అమరావతి : కుప్పంలో వంద శాతం సోలార్ విద్యుత్ లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారు. కుప్పం నియోజకవర్గం ఇక సోలార్ విద్యుత్ వెలుగులతో నిండిపోనుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికి సౌర విద్యుత్ అందించేందుకు నడుం బిగించారు. మిగతా..2లో

## కొత్త వైరస్‌పై భయాందోళనలు..

# ఏపీ ప్రజారోగ్యశాఖ కీలక సూచనలు...

మొదటి పేజి తరువాయి

ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ కొత్త వైరస్ గురించి ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతోంది. ప్రస్తుతానికి మన దేశంలో ఈ కొత్త వైరస్ కేసులేవీ నమోదు కాలేదని.. ఆందోళన అక్కర్లేదని అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి ఏపీ ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ పద్మావతి కీలక వ్యాఖ్యలు చేశారు. హెచ్‌ఎంపీవీ వైరస్ సోకిన తర్వాత మూడు నుంచి 10 రోజుల్లోగా వ్యాధి లక్షణాలు బయటపడుతాయని చెప్పారు. సాధారణ జలుబు లక్షణాలే ఈ వైరస్ సోకిన వారికి కూడా ఉంటాయని ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్.. దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, ముక్కు దిబ్బెడ వంటి సమస్యలు కన్పిస్తాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు లేవని పద్మావతి తెలిపారు. దేశంలోనూ ఎలాంటి కేసులు నమోదు కాలేదని వివరించారు. కొత్త వైరస్ గురించి ప్రజలు ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. కొత్త వైరస్ న్యూమో విరిడే కుటుంబానికి చెందినదని.. కొవిడ్ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఏపీ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి వెల్లడించారు. వైరస్ సోకిన వ్యక్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వారి నోటి నుంచి వెలువడే తుంపర్ల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందన్నారు. వ్యాధి సోకిన వారితో షేక్ హ్యాండ్, సన్నిహితంగా మెలగడం ద్వారా వైరస్ విస్తరించే అవకాశం ఉంటుందన్నారు. వైరస్ సోకిన వారిలో సాధారణ జలుబు లక్షణాలే ఉంటాయని.. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు.

## నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాములు..

# లీకేజీ ఆగకపోతే పెను ప్రమాదం తప్పదా..?

మొదటి పేజి తరువాయి

ఈ లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

పలు చోట్ల డెబ్బతిన్న సాగర్ స్పిల్ వే

ఈ నేపథ్యంలోనే నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ డ్యామ్‌ని కేంద్ర జలసంఘం, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు నిపుణుల బృందం పరిశీలించింది. సాగర్ డ్యామ్ ఇంజనీర్లు గతంలో ప్రతిపాదించిన సుమారు రూ. 160 కోట్ల రూపాయల పనులు, మరమ్మతుల ఎక్కడెక్కడ అవసరపడుతాయో ఆ టీమ్ పరిశీలించింది. ఈ పనుల్లో భాగంగా, డ్యామ్ స్పిల్ వే పటిష్టత, గ్యాలరీ, వాటర్ లీకేజీలకు సంబంధించిన జియోగ్రాఫికల్ విశ్లేషణ, మరమ్మతులు, డ్యామ్‌లో మట్టి పూడికతీతకు సంబంధించిన ప్రాథమిక అంచనాలను కేంద్ర జలవనరుల శాఖకు అందజేయనున్నారు. మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి సీనియర్ జాయింట్ కమిషనర్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని టీమ్ సాగర్‌లో పర్యటించింది. ఇదే బృందం శుక్రవారం నాడు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి, అక్కడి పరిస్థితులను కూడా అంచనా వేసింది.

శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో ఆగని లీకేజీ

ఇక శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో వారం రోజులుగా నీరు లీకవుతుండడం ఆందోళనకరంగా మారింది. నెల రోజుల నుంచి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పాదనతో పాటు, పంప్ మోడ్ పద్ధతిలో శ్రీశైలం డ్యామ్‌లోకి నీటి మళ్లింపు కొనసాగుతోంది. పంపు మోడ్‌లో టర్బైన్ వేగంగా తిరుగుతుండటంతో.. డ్రాఫ్ట్ ట్యూబ్ జీరో ఫ్లోర్ శ్లాబ్ నుంచి నీటి చుక్కలు ధారలా పడుతుండటంతో జెన్‌కో అధికారులు అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అయితే.. సర్జ్ ఛాంబర్, పెన్‌స్టాక్ గేట్లను మూసి వేసి, టర్బైన్‌లో నిలువ నీటిని పూర్తిగా తొలగిస్తే తప్ప లీకేజీ అవుతున్న ప్రాంతాన్ని గుర్తించే పరిస్థితి లేదంటున్నారు అధికారులు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాన్ని 24 ఏళ్ల క్రితం నిర్మించగా.. నీటి లీకేజీని అరికట్టకపోతే జీరో ఫ్లోర్ శ్లాబ్ పడిపోయే ప్రమాదం ఉందని కొందరు ఇంజనీర్లు, మాజీ ఉద్యోగులు చెబుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించిన కేంద్రం బృందం..దీనికి ఓ పరిష్కారం సూచించనుంది. నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాముల భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు పంపనుంది ఈ బృందం.

# వైకుంఠ ద్వార దర్శనానికి నిర్దేశిత సమయంలోనే అనుమతిస్తాం: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

అమరావతి : వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో భక్తులు వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన సమయం ప్రకారం మాత్రమే భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పునరుద్ఘాటించారు. ఆదివారం ఉదయం తిరుమలలోని శ్రీవారి ఆలయ మాఢవీధుల్లో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను బీఆర్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. భక్తులు సంయమనం పాటించి తిరుపతిలో జారీ చేయనున్న ఎస్ఎస్‌డీ టోకెన్లు పొందాలని కోరారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి వైకుంఠ ఏకాదశికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసేందుకు టీటీడీ యంత్రాంగం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు.

వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు ఎలా పొందాలంటే..

జనవరి 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించనున్నారు. వైకుంఠ ద్వార దర్శనానికి ఆన్‌లైన్‌లో టికెట్లను పొందని భక్తులకు నేరుగా తిరుమల, తిరుపతిలో ఎస్ఎస్‌డీ టికెట్లు ఇచ్చేలా టీటీడీ ఏర్పాట్లు చేసింది. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు ఇవ్వనున్నారు. తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కోసం తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేశారు. జనవరి 13 నుంచి 19వ తేదీ వరకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో మాత్రమే టోకెన్లు జారీ చేయనున్నారు.

# సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం పెంచేందుకే ఆర్థిక సాయం

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభయహస్తం చెక్కుల పంపిణీ జరిగింది. సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందజేశారు. సివిల్స్ మెయిన్స్ అర్హత సాధించిన 20 మందికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఉపాధి, ఉద్యోగాల కోసమే తెలంగాణ సాధించుకున్నాం. ఇందుకోసమే యువత తెలంగాణ ఉద్యమంలో పాల్గొంది. ఉమ్మడి రాష్ట్రంలో కంటే తెలంగాణలోనే ఎక్కువ అన్యాయం జరిగిందనే పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయలేదు. తెలంగాణ యువత సహకారంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రగతిభవన్.. ప్రజాభవన్‌గా మారింది. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు ఎంపికైన వారికి శుభాకాంక్షలు. అభ్యర్థులు టాప్ ర్యాంకులో వచ్చి తెలంగాణకు పనిచేస్తే బాగుంటుంది. వెనుకబడిన రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది సివిల్స్‌కు వెళ్తున్నారు. సివిల్స్ అభ్యర్థుల్లో విశ్వాసం పెంచేందుకే ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వంలో ఎప్పుడు పోటీ పరీక్షలు పెడతారో తెలియని పరిస్థితి ఉండేది. చిక్కుముడులు విప్పుతూ ఉద్యోగాలు ఇస్తున్నాం. మా ప్రయత్నాన్ని గమనించండి. రాష్ట్రంలో 14 ఏళ్లుగా గ్రూప్-1 నియామకాలు లేవు. 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నాం అని చెప్పుకొచ్చారు.

# హైడ్రా దూకుడు.. ఐదంస్తుల అపార్ట్‌మెంట్ నేలమట్టం అలా..

మొదటి పేజి తరువాయి



కట్టడాలను నేలమట్టం చేసింది. అలా.. 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. తాజాగా.. తన పనిని మరోసారి ప్రారంభించింది. / ఇప్పటివరకు ఆక్రమణకు గురైన మీరాలం, బమ్ రుక్ ఉద్ దౌలా, మాదాపూర్ తమ్మిడికుంట వంటి ఎనిమిది చెరువులు, 12 పార్కుల భూములను హైడ్రా కాపాడింది. అలాగే.. ఆయా చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన కట్టడాలను కూల్చింది. ఆ స్థలాలను విముక్తి కల్పించింది. అలాగే.. రాయదుర్గం పరిధిలని ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో నిర్మించిన ఇళ్లను, దుకాణాలను సైతం తొలగించింది.తాజాగా.. శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన భారీ అపార్ట్‌మెంట్‌ను కూల్చివేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో 684 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అపార్ట్‌మెంటును నిర్మించారు. ప్రస్తుతం ఇంకా ఇది నిర్మాణ దశలోనే ఉంది. దాదాపు చివరి దశలో ఉంది. ఈ అపార్ట్‌మెంట్ అక్రమంగా నిర్మిస్తున్నారంటూ స్థానికుల నుంచి హైడ్రాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. హైకోర్టు, జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసినా అక్రమ నిర్మాణం కొనసాగుతున్నాయంటూ స్థానికులు హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు అయ్యప్ప సొసైటీని సందర్శించారు. 100 ఫీట్ రోడ్డు పక్కనే నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ నిర్మాణం అక్రమమని తేల్చారు. హైకోర్టు ఆదేశాలు, జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులను సైతం బిల్డర్ బేఖాతర్ చేశాడని తేలింది. సెల్లార్‌తోపాటు జీ ప్లస్ 5 అంతస్తులు కలిగిన ఈ భవనం అక్రమ నిర్మాణం అంటూ 2024 ఫిబ్రవరిలోనే నిర్ధారించారు. అయినా బిల్డర్ పట్టించుకోకుండా నిర్మిస్తూనే ఉన్నాడు. దానిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు కూడా ఆదేశించింది. జూన్‌లో జీహెచ్ఎంసీ మరోసారి నోటీసులు పంపింది. అయినా బిల్డర్ పట్టించుకోలేదు. దీంతో హైడ్రా రంగ ప్రవేశం చేసింది. స్వయంగా రంగనాథ్ వచ్చి చూశారు. అక్రమ నిర్మాణమే అని నిర్ధారించుకున్న తరువాత ఈ ఉదయం నుంచి కూల్చివేత పనులు ప్రారంభించారు.

# ఈ గణతంత్రం రైతుకు అంకితం

హైదరాబాద్ : వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయిం చిందని అలాగే భూమిలేని వ్యవసాయ కుటుం బాలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథ కం' కింద ఏటా రూ.12 వేలు సాయం అందించాలని మంత్రి మండలి నిర్ణయించిందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీ టితో పాటు పేదలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని సి ఎం తెలిపారు. ఈ నెల 26 నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఆ త్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ జరుగనుందని ఆయన తెలిపారు.

కేబినెట్ తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలకు సం బంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడు తూ రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కా ర్డులకు సంబంధించి కేబినెట్ భేటీలో చర్చించామన్నారు. వ్య వసాయ యోగ్యమైన భూమికి గత ప్రభుత్వం ఎకరాకు రూ. 10వేలు ఇస్తే ప్రస్తుతం రైతులందరికి ఎకరానికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. దీంతోపాటు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' కింద భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు రూ.12వేలు, రేషన్ కార్డులు లేని అర్హులందరికీ కార్డులు అం దించాలని నిర్ణయించామని ఈ మూడు అంశాలు జనవరి 26 వ తేదీ నుంచి అమలవుతాయని సిఎం తెలిపారు. డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని 26వ తేదీనే అమలు చేశారని అందులో భాగంగానే తాము ఈ మూడింటిని అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. రైతులకు మేలు చేయాలన్న అందించాలన్న ఉద్ధేశ్యంతో ఈ అంశాలను అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. వ్యవసాయా న్ని పండుగ చేయాలన్న ఉద్ధేశ్యంతో తాము ఈ నిర్ణయాన్ని అ మలు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. రైతులు గందరగోళపడకుండా ప్రభుత్వం నిర్ణయాలు తాను వెల్లడిస్తున్నానని ఆయ న తెలిపారు. వ్యవసాయానికి




అనుకూలమైన భూములకే రైతుభరోసా పథకాన్ని వర్తింప చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపా రు. రాళ్లు, రప్పలు, రియల్ వెంచర్లుగా మారిన భూముల కు, నాలా కన్వర్షన్ అయిన వాటికి, సాగుకు అనుకూలంగా లేని భూములకు ఈ పథకం వర్తించదని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి వాటిని గ్రామసభల్లో పెడతారని ఆయా భూములకు గ్రామసభలు ఆమోదింప చేసుకున్న తరువాత వాటికి రైతుభరోసా ప థకాన్ని అమలు చేస్తామని సిఎం తెలిపారు. ఆదాయాన్ని పెం చాలి, పేదలకు పంచాలన్నదే తమ ఉద్దేశ్యమని సిఎం పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినె ట్ సమావేశం మూడుగంటల పాటు కొనసాగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అందులో భాగం గా కేబినెట్ పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్టుగా తెలిసింది. ఈ అజెండాలో 22 అంశాలు ఉండగా అందులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు ఆమోదముద్ర వే యగా, రేషన్ కార్డుల జారీని ఈనెల 26వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించింది. వీటితో పాటు ఇందిరమ్మ ఇళ్లు, బిసి రిజర్వేషన్లు, నూతన మండలాల ఏర్పాటు, సన్న బియ్యం %-% ఎప్పటి నుంచి ఇవ్వాలన్న అంశాలపై కూడా కేబినెట్ చర్చించినట్టుగా సమాచారం. అంతేకాకుండా పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టాలని, సింగూరు ప్రాజెక్టుకు మంత్రి దామోదర రాజనర్సింహ తండ్రి, దివంగత మంత్రి రాజనర్సింహ పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్యాకేజీ 2 వ్యయం రూ.1,784 కోట్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం. ఇక, పాలమూరు - రంగారెడ్డిలో భాగంగా ఎదుల-డిండికి రూ.1800 కోట్ల అంచనా వ్యయానికి, మరోవైపు పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో 588 కారుణ్య నియామకాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 56 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేయాలని, తెలంగాణ టూరిజం పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపినట్టుగా సమాచారం. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యాన్ని కూడా పంపిణీ చేయాలని కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. జూరాల జలాలతో మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న మార్గాలు, ప్రత్యేమ్నాయాలను పరిశీలించేందుకు టెక్నికల్ ఎక్స్పర్ట్ కమిటీని నియమించాలని కేబినెట్ నిర్ణయించింది. ఎక్కడ నీటి లభ్యత ఉంది..? ఎక్కడ నుంచి ఎంత నీటిని తీసుకునే వీలుంది..? ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మించాలి..? ఇప్పుడున్న ప్రాజెక్టులకు మరింత నీటిని తీసుకునే సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేస్తుంది. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ తాగునీటికి తరలించే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్-2, ఫేజ్-3 కి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో 15టీఎంసీలకు ప్రతిపాదించిన ఈ పథకాన్ని భవిష్యత్ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీలకు పెంచేందుకు ఆమోదం తెలిపింది.కొత్తగూడెంను మున్సిపల్ కార్పొరేషన్‌గా, ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

# మూడు రోజుల పాటు కుప్పంలో చంద్రబాబు పర్యటన.. స్వర్ణకుప్పం విజన్‌కు శ్రీకారం..!

మొదటి పేజి తరువాయి

కుప్పం నియోజకవర్గంలో వంద శాతం సోలార్ పవర్ అందించే ప్రణాళికకు సంబంధించిన కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నారు ముఖ్యమంత్రి. ఆదివారం(జనవరి 5) నుంచి మూడు రోజుల పాటు సొంత నియోజకవర్గం కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన సాగుతుంది. ఆదివారం, సోమ, మంగళవారం కుప్పంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు ముఖ్యమంత్రి. ఇక ప్రకృతి వ్యవసాయం పైనా పలు పైలెట్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు చంద్రబాబు. ఇంటింటికి సౌర విద్యుత్, ప్రకృతి వ్యవసాయం లాంటి పలు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారు. ప్రభుత్వ పనితీరు, స్థానిక అవసరాలపై నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడనున్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పం ప్రజలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు నిర్ణయించారు. తనను ఇన్నిసార్లు గెలిపించిన ప్రజల కోసం.. సమస్యలు లేని కుప్పంగా తన నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు నడుం బిగించారు సీఎం. కుప్పంలో మూడు రోజుల పర్యటన సందర్భంగా...డ్వాక్రా సంఘాలతో సమావేశం కానున్నారు చంద్రబాబు. ఈ క్రమంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలతో పాటు... యువతతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్-2029 కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. కుప్పంను 100 శాతం సోలార్ పవర్‌గా మార్చే ప్రణాళికపై ఆ సభలో మాట్లాడనున్నారు బాబు. ఈ నెల ఏడో తేదీన కుప్పం పర్యటన ముగించుకుని 8న విశాఖలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో పాల్గొంటారు సీఎం చంద్రబాబు.

## తెలంగాణలో వారందరికీ శుభవార్త.. ప్రతీ నెలా 5వ తేదీలోపే ఖాతాల్లోకి డబ్బులు.. మంత్రి కీలక ప్రకటన

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో.. గ్రామీణ ప్రజలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించేందుకు కృషి చేయాలని డీపీఓలకు సీతక్క సూచించారు. ఈ క్రమంలోనే.. సీతక్క శుభవార్త వినిపించారు. గ్రామాల్లోని సఫాయి కార్మికులతో పాటు మల్టీపర్పస్ వర్కర్లకు ప్రతి నెలా.. ఐదో తారీఖులోపే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి వివరించారు. కోయ జాతికి చెందిన తాను కాంగ్రెస్ ఇచ్చిన అవకాశంతో మంత్రి పదవి చేపట్టానని మంత్రి సీతక్క గుర్తుచేశారు. తాను ఎంత సున్నితమో అంత కఠినం కూడా అని.. సీతక్క చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో.. జిల్లా పంచాయతీ అధికారులతో సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే... గ్రామీణాభివృద్ధి, పల్లెల్లో పారిశుద్ధ్యం, ప్రజల సంక్షేమంపై సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రామాలను ప్రగతి పథంలో నిలపాల్సిన బాధ్యత డీపీఓలదేనని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించేందుకు కృషి చేయాలని.. గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతికి స్థానిక పరిస్థితులను బట్టి ప్రణాళికలు రూపొందించి.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ఉందని మంత్రి సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోయినా, ఒత్తిడి తట్టుకుని పనిచేసిన డీపీఓలను మంత్రి సీతక్క అభినందించారు. గ్రామీణ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కిందని.. అందుకే ఉద్యోగాన్ని కేవలం పనిగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. సిబ్బందితో అధికారులు స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తూ.. పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. సిబ్బందితో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహించి.. పనుల్లో వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. "నా శాఖను నేను నా కుటుంబంగా భావిస్తున్నాను. పంచాయతీ రాజ్ శాఖ మన అందరిదీ. మీరూ దీన్ని కుటుంబంగా భావించి పని చేయాలి." అని మంత్రి సీతక్క తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సఫాయి కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్ల పాత్ర ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో వీరి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో.. ఇకపై ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టినట్టు మంత్రి తెలిపారు. గ్రామ పంచాయతీ ద్వారా కాకుండా కమిషనర్ కార్యాలయం నుంచే జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్యల నివారణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని.. గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. సరఫరా చేసే తాగు నీటిపై ప్రజల్లో నమ్మకం కల్పించడమే లక్ష్యమని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనల కోసమే మోదీ విశాఖ వస్తున్నారు : మంత్రి నారా లోకేశ్

అమరావతి : ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇవాళ విశాఖలో సమీక్ష నిర్వహించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను లోకేశ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కీలక ప్రాజెక్టుల శంకుస్థాపనల కోసమే ప్రధాని విశాఖకు వస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీ తన పర్యటనలో నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, రూ.70 వేల కోట్ల ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, విశాఖ-చెన్నై ఎకనామిక్ కారిడార్ లో కృష్ణపట్నం వద్ద కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన... రూ.3,900 కోట్లతో పూర్తయిన రహదారుల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేస్తారని లోకేశ్ వివరించారు. ముఖ్యమైనది, మనందరి కల విశాఖ రైల్వేజోన్ హెడ్ క్వార్టర్స్ నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. గత ప్రభుత్వం కనీసం భూమి కూడా కేటాయించలేదని, దాంతో రైల్వే జోన్ ఆలస్యమైందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం భూమిని కేటాయించడంతో, రైల్వే జోన్ భవన నిర్మాణాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని లోకేశ్ వివరించారు. ఇదేకాకుండా, పలు రైల్వే అభివృద్ధి పనులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఎన్డీఏ విజయం తర్వాత తొలిసారిగా విశాఖ వస్తున్న ప్రధానికి ఘనస్వాగతం పలుకుతామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గాడితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కట్టుబడి ఉన్నామని... గత వైసీపీ ప్రభుత్వం ఒక ఫేక్ ప్రభుత్వం అని విమర్శించారు. గత సర్కారు ఉత్తరాంధ్ర యువతకు ఎలాంటి ఉపాధి చూపించలేదని అన్నారు. అభివృద్ధి చేయకుండా ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు. ప్రముఖ ఐటీ కంపెనీ టీసీఎస్ ను విశాఖకు తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇక్కడి ఎయిర్ పోర్టుకు భూసేకరణ చేసిన ఘనత కూడా ఎన్డీయే కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. విశాఖలోని రుషికొండ ప్యాలెస్ ను ఏంచేయాలో తెలియని పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. ఒక్క వ్యక్తి కోసం రూ.1000 కోట్లు వృథా చేశారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం ఉన్న కంపెనీలన్నింటినీ తరిమేసిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక గూగుల్, టీసీఎస్ వంటి కంపెనీలు ఏపీకి వస్తున్నాయని వివరించారు. వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం ఎలాంటి జీవో ఇవ్వలేదని లోకేశ్ స్పష్టం చేశారు. ఎన్నికల వేళ 80 శాతం మంది వాలంటీర్లతో జగన్ రాజీనామా చేయించారని వెల్లడించారు.ద

# విశాఖ మీద బాబు స్పెషల్ ఫోకస్


మొదటి పేజి తరువాయి

ఎంత వరకూ ఉంది అని ఆలోచించడం వల్లనే. ఇదిలా ఉంటే గతంలో కూడా విశాఖ విషయంలో టీడీపీ ప్రభుత్వం కొంత ఆలోచన చేసిన ఈసారి మాత్రం ఫుల్ ఫోకస్ పెడుతోంది. ఒక విధంగా చెప్పాలీ అంటే విశాఖకు ఇవ్వాల్సిన ప్రయారిటీ ఇస్తోంది అని అంటున్నారు విశాఖను ఎంతలా అభివృద్ధి చేస్తే అంతలా ఏపీకి ఆర్థిక వనరులు సమకూరుతాయని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు. అందుకే మెట్రో రైలు ప్రాజెక్ట్ ని కూడా పట్టాలెక్కించబోతోంది. విశాఖకు మెట్రో రైలుని తీసుకుని వస్తామని బాబు తాజా పర్యటనలో హామీ ఇచ్చారు.

విశాఖను టెక్నాలజీ హబ్ గా రూపొందిస్తామని ఆయన చెప్పారు. విశాఖని ఆర్థిక రాజధానిగా కూడా చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖలో ఈ నెల 8న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించబోతున్నారు ఈ సందర్భంగా రైల్వే జోన్ కి శంకుస్థాపన చేయనున్నారు. అదే విధంగా విశాఖలో ఎన్నో పరిశ్రమలు కొత్తగా రాబోతున్నాయి. దాంతో విశాఖ దశ తిరుగుతుందని అంటున్నారు. ఏపీకి రాజధానిగా అమరావతిని చేసినా కూడా విశాఖ ప్రాధాన్యత దానికి ఉంటుందని ఈ సిటీ ఏపీలో మరో రాజధానిగా అభివృద్ధి చెందుతుందని కూటమి పాలకులు భరోసా ఇస్తున్నారు అందులో భాగమే అనేక కార్యక్రమాలను తీసుకుని వస్తున్నారు అని అంటున్నారు. తలపై బార్లీ సాగు విశాఖ అన్నది మినీ ఇండియాగా ఉంది. ఇక్కడ దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉద్యోగ వ్యాపార కార్యక్రమాల కోసం విశాఖ వచ్చిన వారు ఉన్నారు. దాంతో ఈ కాస్మోపాలిటిన్ కల్చర్ ని మరింతగా వాడుకుంటూ దేశంలోనే మహా నగరాల సరసన నిలపాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. చంద్రబాబు విషయానికి వస్తే విశాఖ మీద ఆయన తొలి నుంచి ప్రత్యేక అభిమానం చూపిస్తున్నారు. ఈసారి ఆయన విశాఖ డెవలప్మెంట్ ని పూర్తి బాధ్యతగా తీసుకున్నారు. విశాఖ ఉత్తరాంధ్రకు గేట్ వేగా ఉంది. విశాఖ బాగు పడితేఅ ఉత్తరాంధ్ర జిల్లాలలో వెనకబాటుతనం కూడా రూపుమాసిపోతుందని అంటున్నారు. ఇక ఉమ్మడి విశాఖ లో కొత్తగా రానున్న పరిశ్రమలకు అలాగే పెరుగుతున్న జనాభాకు దాహార్తిని తీర్చేందుకు గోదావరి జిలాలను తీసుకుని వస్తామని బాబు చెబుతున్నారు. ఈ ఏడాదిలోనే అనకాపల్లికి గోదావరి జలాలు వస్తాయని వచ్చే ఏడాది విశాఖకు వస్తాయని ఆయన చెప్పారు. మొత్తానికి విశాఖకు ఏమి కావాలో అవన్నీ చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంటున్నారు.

## రికార్డు స్థాయిలో పడిపోయిన ఉష్ణోగ్రతలు.. మరో 3 రోజులు బీభత్సమే

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత కోహిర్ లో 6 డిగ్రీలు నమోదు అయ్యింది. ఈ సీజన్లో జిల్లాలో ఇదే అత్యల్ప ఉషోగ్రత.. సంగారెడ్డి జిల్లాలోని 22 ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువ ఉషోగ్రతలు నమోదు కాగా.. మెదక్ జిల్లాలో ఆరు చోట్ల 10 డిగ్రీల కంటే తక్కువ ఉషోగ్రతలు నమోదయ్యాయి.. తెలంగాణలో చలితీవ్రత మరో 3 రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది.. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ తగ్గుతాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు తలిపారు.

రోజంతా చలి పంజా..

రోజంతా చలి పులిలా పంజా విసురుతోంది.. వేకువజామున మొదలవుతున్న దట్టమైన పొగమంచు కమ్మేస్తూ ఉదయం 12గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు.. దీంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు.. బయటకు రావాలంటేనే జనం జంకే పరిస్థితి ఏర్పడింది.. గత కొద్ది రోజులుగా వాతావరణంలో మార్పుల కారణంగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోతున్నాయి..రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత సంగారెడ్డి జిల్లాలోని కోహిర్ లో 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. న్యాల్ కల్ 6.3.. అల్మాయి పేట 7.3, మల్ చెల్మ7.5, నల్లవల్లి 7.7, అల్గోల్ 7.9, సత్వార్ 8.1, బీహెచ్ఈఎల్ 8.2, నిజాంపేట్ 8.5, ఝరాసంగం 8.7, కంకోల్ 9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మెదక్, సిద్దిపేట జిల్లాలో కన్నా సంగారెడ్డిజిల్లాలో చలి తీవ్రత ఎక్కువ ఉంది.. చాలా చోట్లా సింగిల్ డిజిట్ నెంబర్ కి పడిపోతున్నాయి ఉష్ణోగ్రతలు.. ప్రతిరోజు మార్నింగ్ వాక్ కు వెళ్లే అలవాటున్న వాకర్స్, తెల్లవారుజామున 5 గంటలకే నిద్రలేచి మార్నింగ్ వాక్ వెళతారు..పెరిగిన చలి కారణంగా వాకర్స్ ఉదయాన్నే లేవడం లేదు..చలికి భయపడి బయటకు రావడం లేదు.. ఉదయం 7 గంటలు దాటాక మార్నింగ్ వాక్ కు బయలు దేరుతున్నారు.

వైద్యుల సూచనలు..

ఉష్ణోగ్రతలు విపరీతంగా పడిపోతుండటంతో ఆస్తమా పేషంట్లు, వృద్ధులు, చిన్నారులకు ప్రమాదమని వైద్య నిపుణులు చెపుతున్నారు.. అనూహ్యంగా తగ్గుతున్న ఉష్ణోగ్రతలతో పెరుగుతున్న దగ్గు, జలుబు బాధితులపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలంటున్నారు.. రెండేళ్ల లోపు పిల్లలు, 65 ఏళ్లు దాటిన వృద్ధులు ఈ చలి కారణంగా అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పిల్లల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యల తీవ్రత సాధారణ పరిస్థితులతో పోలిస్తే 20 శాతం నుంచి 30 శాతం పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. వృద్ధులపై చలి ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. అ అప్పర్ రెస్పిరేటరీ ఇన్? ఫెక్షన్ గా చెప్పబడే ఈ సమస్య ఎక్కువైతే ముక్కు కారడం.. ఊపిరి తిత్తుల్లోకి చల్లగాలి వెళితే వాయు నాళాలు కుచించుకు పోయి శ్వాస ఇబ్బందితో దగ్గు కూడా తీవ్రమవుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.

# ప్రపంచంలో 3వ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారత్.. నెక్స్ట్ టార్గెట్ అదే!

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. అర్బన్ మొబిలిటీలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది. ఇంత పెద్ద నెట్‌వర్క్‌తో, చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారతదేశం అవతరించింది. ఈ క్రమంలోనే మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఢిల్లీ మెట్రో మెజెంటా లైన్ పొడిగింపును ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నిర్మించిన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల పొడవైన సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. కొత్తగా ప్రారంభించే 13 కి.మీ విభాగంలో, ఆరు కి.మీ భూగర్భంలో ఉంది. కారిడార్‌లోని ఆనంద్ విహార్‌లోని ప్రముఖ స్టేషన్‌ను కలిగి ఉంది. భూగర్భంలో నమో భారత్ రైళ్లు నడపడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. ఇక వేగవంతమైన పట్టణీకరణ ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అర్బన్ మొబిలిటీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ప్రస్తుతం, భారతదేశంలోని 23 నగరాల్లో 993 కిలోమీటర్ల మెట్రో రైలు పరుగులు పెడుతోంది. అదనంగా, మరో 28 నగరాల్లో మరో 997 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ నిర్మాణంలో ఉంది. మెట్రో ప్రాజెక్టలతో పాటు, భారతదేశం ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్స్ లో కూడా పెట్టుబడి పెడుతోంది. ఇది ప్రధాన నగరాలు, పట్టణ కేంద్రాలను కలుపుతూ ఏకీకృత పట్టణ చలనశీలత పర్యావరణ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ కనెక్టివిటీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని భావిస్తోంది %==ూ. %భారతదేశంలోని పట్టణీకరణలో ఒక సంచలనాత్మక ఆవిష్కరణ 'వన్ నేషన్ వన్ కార్డ్' కార్యక్రమం. మార్చి 2019లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ ఒకే కార్డుతో మెట్రో, రైలు, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల్లో అతుకులు లేని ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ఈ చొరవ లక్షలాది మంది ప్రయాణికులకు ప్రజా రవాణాను సులభతరం చేయడం, ఏకీకృతం చేయాలనే ప్రభుత్వ దృక్పథానికి ఉదాహరణ. మెట్రో నెట్‌వర్క్, పట్టణ రవాణా వ్యవస్థలను విస్తరించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు స్థిరమైన, సమర్థవంతమైన పట్టణ చలనశీలతను ప్రోత్సహించడానికి ఒక పెద్ద దృష్టిలో భాగం. 2025 నాటికి, దాదాపు 2,000 కిలోమీటర్ల మెట్రో రైలు 51 నగరాల్లో పని చేయడం లేదా నిర్మాణంలో ఉండటంతో, భారతదేశం అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా స్థిరపడుతుంది. పట్టణ వాసులకు వేగవంతమైన రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. భారతదేశం వేగంగా విస్తరిస్తున్న మెట్రో నెట్‌వర్క్, వినూత్న అర్బన్ మొబిలిటీ సొల్యూషన్‌లు నగరాల పనితీరును మారుస్తున్నాయి. సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం పట్టణ నివాసితులకు ఉజ్వల భవిష్యత్తును హామీ ఇస్తుంది. ప్రయాణాన్ని వేగంగా, మరింత అందుబాటులోకి తీసుకువస్తుంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద మెట్రో

# మాలల జేఏసీ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా కార్యాలయం ముట్టడి

## మాలల జేఏసీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ కంచిమి గోపాల్



వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ):పార్లమెంట్ సాక్షిగా పార్లమెంట్ ఆవరణలో దేశ హెూం శాఖ మంత్రి అమిత్ షా భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ మాట్లాడిన తీరును మాలల జేఏసీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ కంచిమి గోపాల్ ఆదివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాత్రింబవులు కష్టపడి ఎన్నో దేశాలు తిరిగి భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేని ఒక అత్యున్నత రాజ్యాంగాన్ని అందించారు అటువంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ ఆ రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవహేళన చేయడం శోచనీయమని అన్నారు. అదే అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే మీరు ఆ పదవిలో ఉండేవారా ఒకసారి ఆలోచించుకోవాలని వారు హితవు పలికారు. కాబట్టి కేంద్రం లో ఉన్నటువంటి మతతత్వ పార్టీ అయినా బిజెపి అగ్రనాయకత్వం ప్రధానమంత్రి మోడీ దీనిని ఖండించకపోవడం మరో అవమానకరమని ఆక్షేపించారు. అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని బేషరతుగా క్షమాపణ చెప్పాలని నిరసిస్తూ సోమవారం రోజు బిజెపి కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ కోఆర్డినేటర్ కానుగడ్డ యాదయ్య అలాగే మాలల జేఏసీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కో కన్వీనర్లు చెన్నయ్య డబ్బా రాములు మంత్రి చెన్నకేశవులు మిట్టమీది బాలరాజు గోకం చేన్నయ్య ధర్పల్లి రాజు సాతర్ల శివకుమార్ దేవరకద్ర కన్వీనర్ కొండన్న మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా పాలన కాదు దగా పాలన

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



అమరచింత నారాయణపేట (జనం రిపోర్టర్ ):గత సంవత్సర కాలంగా అధికారంలో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి సర్కారు సావు కబురు సల్లగా చెప్పినట్లు, మా ఆర్థిక పరిస్థితి ఏమి బాగాలేదు అర్థం చేసుకోండని చెప్పి ప్రెస్ మీట్ ముగించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.గతంలో ప్రతిపక్ష్యంలో ఉన్న రేవంత్ రెడ్డి రైతు బంద్ మూడు సీజన్లకు ఇవ్వాలని అడిగి, మేము అధికారంలోకి వస్తే ఎకరాకు రూ, 7,500/- ఇస్తామని, సంవత్సరానికి రూ ,15,000/- రూపాయలు ఇస్తామని కనబడ్డ ప్రతి గుడి మీద ప్రమాణం చేసి, సంవత్సరకాలంగా రెండు సీజన్ల డబ్బులు ఎగురగొట్టి, ఇప్పుడు ఖజానాలో డబ్బులు లేవని 15,000/- రూపాయలుఇవ్వలేము, 12,000/- రూపాయలు ఇస్తామని మాట మార్చిన రేవంత్ రెడ్డి దగా పాలనను చూసి తెలంగాణ రైతాంగం కర్రు కాల్చి వాత పెట్టాలని చూస్తోంది.1. రెండు లక్షల రుణ మాఫీ చేయలేదు 2. ?కౌలు రైతులకు 12,000/- ఏమైంది ? 3. మహిళలకు 2,500/- ఇవ్వలేదు.4. ఆటో యజమానులకు 1,000/- ఊసేలేదు. 5. డిగ్రీ పూర్తయిన విద్యార్థినులకు స్కూటీలేమైనవి. 6. తులం బంగారమేది.7. ?వృధాప్యపింఛన్లు 4,000/- ఏమైనవి 8. డబుల్ బెడ్ రూముల విషయమేమైంది.9. 24 గంటల కరెంట్ ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలువదు. 10. దొడ్డు వడ్లకు బోనస్ ఎందుకివ్వలేదు.ఆర్థిక వ్యవస్థ పైన అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా హామీలు, గ్యారంటీలు ఇస్తామని అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కారుకు గుణపాఠం చెప్పే రోజు ఎంతోదూరం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ నర్సన్ గౌడ్, శెట్టి మహేష్, వెంకటేష్, సురేందర్ గౌడ్, రమేష్ , నగేష్ శ్రీరామ్ , అజిత్ రెడ్డి బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారంను అందుకున్న ప్రముఖ కవి,రచయిత తెలుగు తిరుమలేష్



అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):తెలంగాణలో ఉన్న బహుజన నాయకులకు, వివిధ సామాజిక సంస్థలలో సేవలు అందిస్తున్న సామాజికవేత్తలకు,కవులకు, కళాకారులకు, అభ్యుదయ వాదులకు ఇచ్చే పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారంను అమరచింతకు చెందిన ప్రముఖ కవి రచయిత తెలుగు తిరుమలేష్ ఆదివారం రోజున బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్,,హైదరాబాదులో ప్రముఖుల చేతుల మీదుగా పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, శివ ముదిరాజ్, డా.హేమలత, రాములు, జనార్దన్, పాండు తదితరులు పాల్గొన్నారు.పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను,అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు అని అతిథులు, నిర్వహకులు తెలియజేశారు.తెలంగాణ రాబిన్ హుడ్,ప్రజా వీరుడు,బహుజన గొంతుక పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారంకు నన్ను ఎంపికచేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని కవి,రచయిత తెలుగు తిరుమలేష్ అన్నారు.ఈ సందర్భంగా కవి తెలుగు తిరుమలేష్ గారికి పలువురు నాయకులు,పెద్దలు,కవులు, స్నేహితులు అభినందనలు తెలియచేశారు.

# దేవతల పొంగల్లులో పాల్గొన్న దద్దాల

## అంకాలమ్మ , పోలేరమ్మ ,చౌడమ్మలకు పూజలు చేసిన దద్దాల



(కనిగిరి (జనం రిపోర్టర్ ):పిసిపల్లి మండలం పెదఇర్లపాడు పంచాయతీలో ఆదివారం నిర్వహించిన అంకాలమ్మ తల్లి , పోలేరమ్మ తల్లి ,చౌడమ్మ తల్లి పొంగళ్ళు కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. దేవతలకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. దద్దాల నారాయణ యాదవ్ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ సింగల్ విండో చైర్మన్ పోలు జయరామి రెడ్డి,జడ్పీటీసీ పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, భూమి రెడ్డి.కొండా రెడ్డి,లింగాలదిన్నె నరసింహ రెడ్డి,మడతల ఓబుల్ రెడ్డి ,మేకల మాల్యాద్రి యాదవ్,బోగాల అంజిరెడ్డి,శీలం సుదర్శన్ బోగాల వెంకటేశ్వర్లు,బొమ్ము అంజిరెడ్డి,నరాల రమణారెడ్డి,లెక్కల చెలమారెడ్డి,ఉండేలా వెంగళరెడ్డి,మైలా మాలకొండయ్య,సూర మాల్యాద్రి,పెద్దిరెడ్డి,పాలగిరి బాలిరెడ్డి,సూర కొండారెడ్డి,మందా మహేంద్ర రెడ్డి,మైలా నరేష్,మడతల కిషోర్ రెడ్డి,బోగాల మనోజ్ రెడ్డి,ఆలూరు బీమి రెడ్డి,లెక్కల బ్రహ్మానంద రెడ్డి,యారవ నరసింహ,దేసిరెడ్డి బ్రహ్మ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఈర్ల శ్రీను,మార్తాల వెంకటేశ్వర రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ధనుర్మాసాన్ని పురస్కరించుకుని22వ పాశురం

రేపల్లె (జనం రిపోర్టర్ ):ధనుర్మాసం సందర్భంగా స్థానిక ఉప్పూడి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రధాన అర్చకులు శ్లోకం చెబుతూ అఙ్ మాలత్తరశర్, అబిమాన భ్గమాయ్ వన్దు నిన్ పళ్లిక్కటిల్ కీళే శ్గమిరుప్పార్ పోల్ వన్దు తలైప్పెయ్ దోమ్ క్గిణివాయ్ చ్చెయ్ ద తామరై ప్పూప్పోలే శ్గెణ్ శిఱిచ్చిణిదే యెమ్మేల్ విళియావోబీ త్తిఙ్గళు మాదిత్తియను మెళున్దాఙ్బోల్ అఙిరణ్డు ఙ్గణ్డు ఙ్గళ్ మేల్ నోక్కుదియేల్ ఙ్గళ్ మేల్ శాబ మిళిన్దులో రెమ్బావాయ్.

### శ్లోకం యొక్క భావాన్ని తెలియజేశారు :

- ఈ సుందర సువిశాలమైన భూమిని ఏకఛత్రాధిపత్యముగ నేలిన రాజులందరును తమ కెదురెవ్వరు లేరను అహంకారమును వీడి, అభిమానులై నీ శరణు జొచ్చిరి. అనన్య శరణాగతిని చేయుచు నీ సింహాసనము క్రింద గుంపులు గుంపులుగా చేరినట్లు మేమును అనన్య ప్రయోజనులమై వారివలె నీ శరణుజొచ్చినాము. మాకు నీవు దక్క వేరు దిక్కులేదు స్వామీ! చిరుమువ్వలు నోళ్ళు తెరచినట్లుగను, సగము విరిసిన తామరపూవువలెను మెల్లమెల్లగా విప్పారిన నీ సుందర నేత్రాలనుంచి జాలువారు వాత్సల్య కరుణారస దృక్కులను మాపై ప్రసరింపనిమ్ము. సూర్యచంద్రులుదయించెయనునట్లు కనిపించు నీ కన్నుదోయి నుంచి జాలువారే కరుణ వాత్సల్యం రసదృక్కులు మాపై ప్రసరించినచో మా కర్మ బంధములన్నీ తొలగిపోవును కనుక మా కర్మబంధములు తొలగగనే మేము నిన్ను చేరుకొందము కద! మా వ్రతమునకు పొందవలసిన ఫలము గూడ యిదియేగదా! యని ఆండాళ్ తల్లి కర్మ బంధం. తొలగితే ముక్తి లభిస్తుందని' తెలియజేస్తోంది.

### అవతారిక:-

పరమాత్మను పొందాలని కోరుకొనేవారు స్వామికి సంపూర్ణ శరణాగతులవ్వాలి. సంపూర్ణ ప్రపత్తిని చేయాలి. స్వామి పాదాలచెంత వ్రాలి 'నీవు దక్క మాకు దిక్కులేదు. మేము పూర్తిగా నీవారమే' అనే శరణాగతి చేసి పాదాల నాశ్రయించాలని ఆండాళ్ తల్లి బోధిస్తోంది. ఈ మాలికలో - మేము నిన్ను స్తుతిస్తుండగా నీ అతిలోక సుందరమైన రూపాన్ని - అనగా మెల్లమెల్లగా నీ సూర్యచంద్రులవంటి కన్నులను వికసింపచేస్తుండగా అందుండి నీ కరుణా కటాక్ష వీక్షణాల వాత్సల్యరసపూర్ణధారలను తనివితీరా పొంది ఆనందించాలని వచ్చామని గోపికలు తెలిపారు. కర్మల కారణంగా పరమాత్మకు బహుదూరమైన జీవులు తిరిగి కలుసుకొనేటట్లు చేసేదే యీ ధనుర్మాస వ్రతమంటుంది మన ఆండాళు తల్లి.



# మొక్కుబడిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం...

పొన్నూరు (జనం రిపోర్టర్ ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని పొన్నూరు మండల అధికారులు మొక్కుబడిగా సాగిస్తున్నారు. అధికారులు సమస్యల అర్జీల పై నిర్లక్ష్య చూపటం వలన గత మూడు నెలల కాలంలో సమస్యలు పదిలంగా ఉన్నాయి. మండల అధికార యంత్రాంగం మారి మూడు నెలలు కావస్తున్న పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అర్జీలు ఇచ్చేందుకు విముఖత చూపటం లేదు. పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే పీజిఆర్ఎస్ కార్యక్రమంలో 1,2,3 అర్జీలు మాత్రమే రావటం గమనార్హం. స్థానిక మండల అధికారి సమస్యలపై దృష్టి సారించకపోవడంపై ప్రజలు అర్జీలను ఇచ్చేందుకు ఇష్టపడటం లేదని ఆరోపిస్తున్నారు. ప్రజలు చిన్న,చిన్న సమస్యలపై ఇచ్చే అర్జీల పరిష్కారం కూడా చేయకపోవడంతో మండలంలోని ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమ%శీ% లో అర్జీలు ఇవ్వాలంటే వెనకడుగు వేస్తున్నారు. గతంలో కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు పదుల సంఖ్యలో అర్జీలు అందించేవారు కానీ మూడు నెలల కాలం నుంచి వారానికి ఐదు అర్జీలు కూడా దాటడం లేదంటే వారి నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని పలువురు పట్టణంలోని ప్రముఖులు ఆరోపిస్తున్నారు. ప్రజా సమస్యలను స్థానికంగానే మండల స్థాయి అధికారులు పరిష్కరించేందుకు ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించే కార్యక్రమంలో కూడా కొందరు క్రింది స్థాయి అధికారులు చేతివాటం చూపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పదుల సంఖ్యలో వచ్చిన సమస్యలను అధికారులు ఇట్టే పరిష్కరించే వారు కానీ మూడు నెలల కాలంలో అర్జీలు రాకపోగా వచ్చిన అర్జీలకు పరిష్కారం లేకపోవడం గమనార్హం. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థాయి అధికారులు వీక్షణ కార్యక్రమం ద్వారా అధికారులను ఆదేశిస్తున్న ఆదిశగా మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టకపోవటంపై ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం నిర్వీర్యం అవుతుంది. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అధికారులు



మొక్కుబడిగా హాజరై వచ్చామా.. వెళ్ళామా.. అన్న చందనంగా మారింది. మండల స్థాయి అధికారితో మండల అధికారులు సమన్వయం లేకపోవడంతో సమస్యల పరిష్కార వేదిక అభాసపాలవుతుంది. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలలో ఎక్కువగా పట్టాదారు పాసుపుస్తకం, అడంగల్ సమస్యలపై ప్రజలు అందిస్తున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని అధికారులు నిర్లక్ష్య ధోరణి వహించటం తో పాటు వివిధ కారణాలు చెప్పి సమస్యలను పరిష్కరించటం లేదని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించటం లేదనీ స్థానిక ప్రజాప్రతినిధి దృష్టికి కొందరు తీసుకెళ్లిన అధికారులు నిర్లక్ష్యం వీడటం లేదనిలేదని సవా లక్ష కారణాలు చూపించి సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోకపోవడంతో ప్రభుత్వం ఉద్దేశం నీరుగారిపోతుంది. జిల్లాస్థాయి అధికారులైన కార్యక్రమం పై దృష్టి సారించి స్థానిక అధికారులకు సత్వర ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆరోగ్యం పట్ల నిరంతర శ్రద్ధ ఆవశ్యకం

.రేపల్లె (జనం రిపోర్టర్ ):వ్యక్తిగత ఆరోగ్యం సామాజిక ఆరోగ్యం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అత్యవసరం. ఈ క్రమంలో భాగంగా వ్యక్తి తన ఆరోగ్యం పరిరక్షించుకుంటూ కుటుంబ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ సామాజిక ఆరోగ్యం పట్ల బాధ్యతతో ప్రవర్తిస్తూ ఉన్నప్పుడే అందరికీ ఆరోగ్యం అనే కల వాస్తవం రూపం లోనికి వస్తుందని డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలియ జేశారు ఆదివారం ఆయన మాట్లాడుతూ దారిద్రియ రేఖకు దిగువనున్న నిరుపేదలకు, పేదలకు, లోయర్ మిడిల్ క్లాస్, మధ్యతరగతి కుటుంబాల వారికి ఉపయోగపడే నిజంగా వారిని ఆరోగ్యవంతులుగా చేయగలిగినప్పుడు మరియు వారి కుటుంబాలకు ఆరోగ్య విషయంలో నిరంతరం సహాయపడే విధంగా మనం ఉన్నప్పుడే లక్ష్యం సాధ్యపడుతుందని స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ రేపల్లె ల సంయుక్త నిర్వహణలో శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణమండపంలో ఈరోజు ఏర్పాటు చేసిన ఆరోగ్య కార్యక్రమం ను ప్రారంభిస్తూ స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం నాయకులు ప్రముఖులు అనగాని శివప్రసాద్ తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం విషయంలో అటు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ ఇటువైపు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి సామాజిక ఆరోగ్య విషయంలో ప్రజల ఆరోగ్యం కొరకు చైతన్య శిబిరాలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించినప్పుడే మనం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మించుకోగలమని తెలియజేశారు. శివ ప్రసాద్ మాట్లాడుతూ అత్యంత విలువైన నాణ్యమైన మందుల్ని నామమాత్రపు ఖరీదుకు అందిస్తూ ఉపయోగవంతమైన క్యాంపును%ు% నిర్వహిస్తున్న నిర్వాహకులు మెడికల్ అండ్ కల్చర్ అసోసియేషన్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ అయిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ ఎంతో ఖరీదైన మందులను నాణ్యత గల మందులను ప్రజలలో నిబద్ధత కోసం తక్కువ మొత్తానికి వారికి అందచేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో



దాదాపుగా 102 మంది అవసరమైన వ్యక్తులకు వారి మెడికల్ రిపోర్ట్స్ ను పరిశీలించి తక్కువ ఖరీదులో మందులు అందజేయడం జరిగిందని అలానే వారికి షుగర్ వ్యాధి పరీక్షలు బీపి టెస్టులు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ గొట్టిముక్కల బాపారావు మరియు ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో సంజీవని ఎమర్జెన్సీ మల్టీస్పెషల్టి హాస్పిటల్ డాక్టర్ బి వంశీ, స్థానిక నాయకులు గుర్రం మురహరి, రవి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కార్య నిర్వాహక కమిటీ సభ్యులు డి వాసు, ఏ ప్రభాకర్ రావు మరియు సయ్యద్ కరీముల్లా లు పాల్గొన్నారు. ఈ క్యాంపు నందు సంజీవని హాస్పెటల్ స్టాఫ్ తమ సేవలను అందజేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరం ఓవరాల్ కన్వీనర్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ మరల ఈ ఆరోగ్య శిబిరం మార్చి 2 వ తేదీన నిర్వహించబడుతుందని అలానే ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ మంచి అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని వచ్చే క్యాంపు కొరకు ఈ సందేశం మరింత మంది పేదలకు అవసరత ఉన్నవారికి చేరే విధంగా చూస్తామని తెలిపారు

## టిట్కో గృహాలను తగ్గడమే లబ్ధిదారులకు అందజేయాలి




రేపల్లె (జనం రిపోర్టర్ ):టిట్కో గృహాలను తక్షణమే పూర్తి చేసి లబ్దిదారులకు పంపిణి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ దూ చేశారు. ఆదివారం రేపల్లె లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల పట్టణాలో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో అధికార తెలుగు దేశం ప్రభుత్వం పూర్తి చేసిన టిట్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, రేపల్లె పట్టణంలో అసంపూర్తిగా ఉన్న టిట్కో గృహాలను తక్షణమే పూర్తి చేసి లబ్దిదారులకు పంపిణి చేయాలని నాగాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, శాఖ కార్యదర్శి చొక్కాకుల శివశంకర్, టిట్కో లబ్ధిదారులు టి. సత్యనారాయణ, జాలయ్య తదితరులు పాల్గొన్నారు...

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం
## ఎస్టీయూ డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



రామడుగు(జనం రిపోర్టర్ ):చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తన క్యాంపు కార్యాలయంలో స్టేట్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ 2025 నూతన సంవత్సర డైరీని ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన ఎస్టీయు బాధ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనలో అనేక దశాబ్దాలుగా ఎనలేని పోరాటం సాగిస్తున్నదని, స్వాతంత్రానికి ముందే ఏర్పడి ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు కల్పించిన సంఘం ఎస్టీయూ అని వారు అన్నారు ఎస్టియు డైరీలో ఉపాధ్యాయ విద్య పరమైన అనేక అంశాలు సమగ్రంగా పొందుపరిచారన్నారు.విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని పేర్కొన్నారు.ఉపాధ్యాయ సమస్యల సాధనలో తన పూర్తి సహకారం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రా చారి రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, సాన కిషన్, కందుకూరి దయానంద్, వెలిచాల వెంకటస్వామి సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి జిల్లా బాధ్యులు కోట శ్యామ్ కుమార్, కోట శ్యాం కుమార్ దాసరి సుభాష్, రజాక్ పాషా, గోలి సతీష్, మేరుగు అంజయ్య, బోల్ల బత్తిని వెంకటరమణ, కందుకూరి శ్రీనివాస్ ,లక్ష్మణాచారి,తాడూరి మాధవస్వామి, లక్ష్మీరాజం బందెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందెం స్థావరాలపై పోలీసులు దాడి



రేపల్లె జనవరి5 (జనం రిపోర్టర్ ):నియోజకవర్గంలోనినిజాంపట్నం మండలం అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేల స్థావరం పై ఆదివారం పోలీసుల దాడిజేశారువీరంకి వారిపాలెంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడులు చేసిన పోలీసులు ఈ సందర్భంగానలుగురిని అదుపులోకి తీసుకుని ... 2 కోళ్లు,4500 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు .అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవుఅని అన్నారుకోడి పందేలు ,పేకాట నిర్వహిస్తే తరచూ దాడులు చేస్తూ ఉంటాం...పట్టు బడిన వారి పై కేసులు నమోదు చేస్తాం.

## మళ్లీ ...సిల్ట్ తీస్తున్నారు...





పొన్నూరు (జనం రిపోర్టర్ ):పొన్నూరు పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా గత వారం రోజుల నుండి కసుకర్రు రోడ్డులో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కాలువల్లో సిల్ట్ తొలగిస్తున్నారు. గత రెండు నెలల క్రితం ప్రజాధనం లక్షలాది రూపాయలు వెచ్చించి పురపాలక సంఘం లోని ప్రధాన మురుగు కాలువల్లో (కసుకర్రు రోడ్డుతో సహా) సిల్ట్ తొలగించారు. ఇటీవల కసుకర్రు రోడ్డులోనే కాకుండా ప్రధాన కాలువల్లో కూడా సిల్ట్ తొలగింపు చేపట్టటం పై పట్టణంలో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలల క్రితమే తమ షాపుల ముందు ఉన్న బండలు తొలగించి తీశారని మళ్ళీ బండలు తొలగించి వ్యర్థాలు తీయటం ఏమిటని వ్యాపారస్తులు సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. గతంలో చేసిన పని మళ్లీ చేయటం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో మున్సిపల్ అధికారులు చెత్త వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించటంతోపాటు రెండు నెలల క్రితం సిల్ట్ కూడా తొలగించారు. ఒకే పని మళ్లీ మళ్లీ చేయటం ఏమిటని ఆరోపణలు గుప్పిస్తున్నారు. అప్పట్లో సీల్ట్ తొలగించే కార్యక్రమం పారదర్శకంగా చేయలేదా?.. అని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఏది ఏమైనా సీల్ట్ తొలగింపు కార్యక్రమం మంచి పరిణామమే అని కొందరు మున్సిపల్ అధికారులపై అభినందనలు కురిపిస్తున్నారు.


# తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ రాష్ట్రం

**రైతు సంక్షేమమే లక్ష్యంగా**
**రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది**
**దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో**
**సంక్షేమ పథకాలను**
**అమలు చేస్తున్న ప్రభుత్వం**
**గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా**
**దివాలా తీయించిన బిఆర్ఎస్ పార్టీ**
**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు.... సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోంది, దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ.12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని మారుతికంగా దివాలా తీయించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ముంచిన రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచింది.గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేస్తోంది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కండ్లలో నిప్పులు పోసుకుంటున్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దు.రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాల రూప కల్పనకు కృషి చేస్తోంది.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , చొప్పదండి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒడ్నాల యగ్నేష్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య , బుర్గు గంగన్న, రోమాల రమేష్, కొల్లిపాక స్వామి,పడ్నాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, బట్టు లక్ష్మీనారాయణ,కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, మేర్గ కొండయ్య, అట్లా శేఖర్ రెడ్డి, పడతపల్లి కిషన్, బైరి సంపత్ , రుద్ర మల్లేశం, చందు, కరుణాకర్ ,మధు, సతీష్ , మంత్రిలత, కొల ప్రభాకర్,,వేముల అంజి, మంత్రి మహేందర్ ,కుమార్,నవిన్, మ్యాక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ రహీం సాహెబ్ కు పురస్కారం



పొన్నూరు (జనం రిపోర్టర్ ):తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి జానపద సంక్రాంతి జాతీయ కవి సమ్మేళనం విజయవాడలోని ఠాగూర్ గ్రంధాలయంలో నిర్వహించారు. ఈ కవి సమ్మేళనం లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్ర సాహితీ కవులు పాల్గొన్నారు.పొన్నూరు కు చెందిన ఆర్టీసీ కండక్టర్ షేక్ రహీం సాహెబ్ తన స్వీయ కవిత "సంక్రాంతి సంబరాలు"అనే కవితా గానం చేసిన రహీం సాహెబ్ సభికులను తన గానామృతంతో రంజంప చేశారు .కవిత గానం చేసిన రహీంసాహెబ్ ను తెలుగు కళా రత్నాలు జాతీయ కన్వీనర్ యు వి రత్నం జాతీయ కన్వీనర్ అవార్డు కమిటీ డైరెక్టర్ ధనాశి ఉషారాణి చేతుల మీదుగా మెమెంటో శాలువా షీల్డ్తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు విశ్వామిత్ర ప్రసాద్, గాయకుడు జి. పేతురు ,డాక్టర్ హనీఫ్ చంద్ర , వీధి దుర్గారావు , బొక్కెల రాము, అభినందనలు తెలియజేశారు.

## శ్రీ భవన్నారాయణ స్వామి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పొన్నూరు(జనం రిపోర్టర్ ):సమాజానికి ఎంతో ఉన్నతమైన వ్యక్తులను అందించిన ఘనత శ్రీ భావనారాయణ స్వామి సంస్కృత కళాశాలకే దక్కుతుందని విశ్రాంత ప్రధాన ఆచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శ్రీ భావనారాయణ స్వామి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కళాశాల ఎంతో చరిత్ర కలిగినటువంటిదని ఈ కళాశాలలో ఎంతో విద్యను అ.భ్యసించి అష్టావధానులుగా, శతావధానులుగా, నేత్రావధానులుగా, కీర్తి ప్రతిష్టలు గడించారన్నారు. ఎంతోమంది సరస్వతీపుత్రులను అందించిన ఘనత ఈ కసా ఈ కళాశాలకే చెందుతుందన్నారు. ఉద్దండు లేనటువంటి అధ్యాపకులు ఈ కళాశాలలో ఉండడం వల్లే ఇక్కడ చదివినటువంటి విద్యార్థులు కూడా ఉద్దండెలుగా తయారయ్యారన్నారు. చిట్టి గూడూరు కళాశాలలో ఎంతో క్రమశిక్షణతో విద్య అభ్యసించిన అటువంటి వారు ఇక్కడ గురువుగా ఉండి ఇక్కడ కూడా అక్కడి సుపరిమాల సుపరిమాలాలను సుగందాలను వెదజల్లడంతో ఈ కళాశాలలో చదివినటువంటి వారు ఎంతోమంది ఉన్నతులుగా ఎదిగారన్నారు. భావ దేవుని ఆశీస్సులు మెండుగా ఉండటం వల్ల రాష్ట్రంలోని నలుమూలల నుంచి ఎంతోమంది విద్యార్థులు ఇక్కడికి విచ్చేసి విద్యను అభ్యసించి విద్యా సుగందాలను రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో అందిస్తున్నారు. బావ దేవుని యొక్క అనుగ్రహం ఈ క్షేత్రం యొక్క మహత్యం వల్లే ఎంతో మంది విద్యార్థులు తమ జీవితాలను సార్థకం చేసుకున్నారన్నారు. కళాశాల స్థాపించిన నాటి నుండి ఇక్కడ చదివినటువంటి పూర్వ విద్యార్థులందరూ ఈ సమావేశంలో పాల్గొనడం విశేషం. ఎంతోమంది ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా తెలుగు పండితులుగా పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్నటువంటి వారు ఇక్కడికి రావడం విశేషమన్నారు. వేదాల వెంకట సీతారామాచార్యులను విద్యార్థులందరూ అందరూ తమ భుజాల మీదకు ఎత్తుకొని వేదిక వరకు తోడుకొని వచ్చారు. గురువైనటువంటి వేదాల సీతారామాచార్యులపై పుష్ప వర్షం కురిపించారు. అనంతరం శ్రీమాన్ సీతారామాచార్యులు గారిని దృశ్యాలు వాళ్ళతో మెమొంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# భద్రత మీ జీవితానికి సురక్ష...
# ప్రమాదారహిత కమీషనరేట్ గా మార్పుకు అందరం సహకరించాలి....

**రోడ్డు భద్రత నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలి.....**
**రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కమిషనరేట్ లో 5 కె రన్....**
**పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్....**



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. ప్రమాద రహిత కమిషనరేట్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో 5కే రన్ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, సిపి అనంతరం శాంతి పతకాలను ఎగరవేసి 5కే రన్ ను జెండా ఊపి ప్రారంభించి పోలీస్ అధికారులు, సిబ్బంది తో కలిసి కమిషనరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం మీదుగా గాంధీ చౌరస్తా వరకు పెద్దఎత్తున 200మంది పోలీస్



అధికారులు, సిబ్బంది తో నిర్వహించిన 5కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని సీపీ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలనీ, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని యువత తాత్కాలిక ఆనందం కోసం ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్, చేస్తూ విలువైన ప్రాణాలు విడిస్తున్నారు, ప్రమాదాలకు గురై తల్లితండ్రులకు మనో వేదనను మిగిలిస్తున్నారు. తోటి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు అని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రతి సంవత్సరం అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ తగ్గడం లేదని, ప్రజలు చైతన్యవంతులై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు వారికి సహకరించాలన్నారు. గత ఏడాది కాలంలో రామగుండం కమిషనరేట్ ట్రాఫిక్ పోలీస్ వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు 13 కోట్ల రూపాయల జరిమానాలు విధించడం జరిగింది అని సిపి తెలిపారు.




**5కె రన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సిపి అభినందించారు.**



ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్ద పెల్లి ఏసిపి జి కృష్ణ, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏ సి పి లు ప్రతాప్, సుందర్రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సత్యనారాయణ, లు కమీషనర్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## మనసున్న మారాజు ఆకుల విజయకుమార్( బాబు) టక్కని ఎవరు పిలిచినా పలికే మారాజు,



నార్పల(జనం రిపోర్టర్ ):అనంతపురం నుండి విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం ప్రారంభించడానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి పాల్గొన్న నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. అనంతపురం నుండి బయలుదేరిన ప్రత్యేక రైలు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని, ఆ శుభ ఘట్టానికి సాక్ష్యమయ్యాను. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, మరియు బీజేపీ నాయకులు భారీగా పాల్గొనడం ప్రత్యేకంగా గుర్తించదగిన విషయం.మన హిందూ సంప్రదాయాల పరిరక్షణకు, విశ్వ హిందూ పరిషత్ చేస్తున్న కృషి అభినందనీయం. ఈ చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నము.

## ఎస్ టి యు జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించిన డాక్టర్ బంగారు స్వామి



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):జిల్లా శాఖ నూతన జంత్రి క్యాలెండర్ ను డాక్టర్ బంగారు స్వామి రెనీ హాస్పిటల్ లో మధ్యాహ్నం ఆవిష్కరించారు.8 దశాబ్దాలుగా ఎస్టియు సంఘం ఉపాధ్యాయ సౌకర్యాల సాధనలో ముందుందని అన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన ఉత్తమమైన వైద్య సేవలు తమ హాస్పిటల్స్ లో అందిస్తున్నామని, తమ సంస్థ ద్వారా చేపట్టే వివిధ సేవా కార్యక్రమాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.ఎస్టీయూ సంఘం ఉపాధ్యాయ విద్యారంగ సేవలో ముందుంటుందని,మరిన్ని సామాజిక కార్యక్రమాల వైపు ఉపాధ్యాయులు దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,రాష్ట్ర బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని వాలీబాల్ కిట్ అందజేత. ,

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గూడూరి శ్రీనివాస్ గౌడ్.



జూలపల్లి, (జనం రిపోర్టర్ ):జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు మరియు యూత్ సభ్యుల కోరిక మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి శ్రీనివాస్ గౌడ్ వాలీబాల్ కిట్టుని అందించారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యూత్ సభ్యులు అడిగిన వెంటనే వాలీబాల్ కిట్టును అందజేశానని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని అన్నారు. ఈ ఒక్క కిట్టు ని అందించడమే కాకుండా భవిష్యత్తులో పెద్దాపూర్ గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉన్నానని, పెద్దాపూర్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తానని అన్నారు. అనంతరం యూత్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేసి మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళ్ళెపెల్లి ఉమేందర్, కిషన్, రాజు, నరేష్, స్వామి, లచ్చయ్య కల్లెపల్లి రాయమల్లు మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామికి, సీతారాముల వారికి

### మహా యాగం చేసిన మాజీ సర్పంచ్ బాధవత్ రాజు నాయక్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బామ్లు నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో హనుమాన్ గుడిలో, బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ బాధవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో... అభయాంజనేయ స్వామి కి మకర తోరణాలు ఏర్పాటు చేసి, మహా యాగం చేయడం జరిగిందని బామల నాయక్ తండ మాజీ సర్పంచ్ బాధవత్ రాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బామల నాయక్ తండ మాజీ సర్పంచ్ బాధవత్ రాజు నాయక్ మాట్లాడుతూ...



మా గ్రామంలోని ప్రజలు అందరూ కూడా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పిల్ల పాపలతో చల్లగా ఉండాలని మా గ్రామంలో వెలిసినటువంటి అభయాంజనేయ స్వామికి, సీతారాముల వారికి మకర తోరణాలు ఏర్పాటు చేసి, మహా యాగం చేయడం జరిగింది. అనంతరం అపూర్వ ఘట్టాన్ని తిలకించడానికి భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై ఆంజనేయ స్వామిని దర్శించుకుని, అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ బాదావత్ రాజు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ దంపతులు బాదావత్ లక్ష్మి -రాజు నాయక్, సారయ్య -మంజుల, వాసు -లక్ష్మి, ఇస్లావత్ సక్కాల్, ఇస్లావత్ రాజు తౌరియా ఇస్లావత్ రాజు ( లల్లి), మూడు రమేష్, భూక్యా రాజేష్, గట్టియా కోబ్లియా, తిరుపతి, యువకులు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి రూ.3 వేలు తక్షణమే నిరుద్యోగులకు అందించాలి




పొన్నూరు(జనం రిపోర్టర్ ): నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏఐ వై ఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య అన్నారు. ఆదివారం పొన్నూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మహాసభ ఏఐవైఎఫ్ నాయకులు పరిగిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు హాజరై ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు నిరుద్యోగులుగానే ఉన్నారని ప్రభుత్వాలు మారుతున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కిస్తూ యువతను మోసం చేస్తూనే వస్తున్నారని వారు అన్నారు. ఏఐవైఎఫ్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి విజయాలు సాధించిందని ఆనాటి నుంచి నేటి వరకు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ యాక్ట్ తీసుకురావాలని పోరాటం చేస్తూనే ఉందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పిస్తానని చెప్పి ఎన్నికల హామీని అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇంతవరకు నిరుద్యోగ భృతి అనే మాటే లేదని . ప్రభుత్వాలు మారుతున్న నిరుద్యోగులు మాత్రం ప్రభుత్వ మాటలు నమ్మి మోసపోతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రెండు లక్షల 65 వేల ప్రభుత్వ ఉద్యోగాల్ని భర్తీ చేస్తానని చెప్పి ప్రతి ఏటా జనవరి కి నిరుద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగిగా మిగిలిపోయాడని అన్నారు. అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు రెండు లక్షల 65 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి అమలు చేయలేదని అన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు హామీ అమలుపరచలేక పోయారని . వాలంటరీలకు 5000 కాదు పదివేల రూపాయలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు వాలంటరీలను విధుల నుండి తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం వచ్చే సంవత్సరం నుంచి అమలు చేస్తానని దాటవేస్తున్నాడని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి 3000 తల్లికి వందనం 15000 తక్షణమే చెల్లించాలని, మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చైతన్య డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలను కచ్చితంగా అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా నియోజకవర్గాలలో పోరాటాలకు అఖిల భారత యువజన సమైక్య సిద్ధమవుతుందని హెచ్చరించారు పొన్నూరు నియోజకవర్గంలో సమస్యలు సమస్యలుగానే ఉన్నాయన్నారు చిన్న పిల్లలకు ప్రత్యేకంగా ఆసుపత్రి నిర్మించాలని జంగాల డిమాండ్ చేశారు. డిమాండ్ చేశారు. తక్షణమే చిన్న పిల్లల ఆసుపత్రి పై దృష్టి పెట్టాలని జంగాల చైతన్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమలో తీసుకొస్తే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతని మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక మాట చెబుతూ ఎన్నికల్లో పొందుపరిచిన హామీలను నెరవేర్చడం లేదని నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు చెల్లిస్తానని దానితోపాటు పెండింగ్లో ఉన్న ఉద్యోగాల మొత్తం భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేశారని ఆయన అన్నారు. రెండు లక్షల 65 వేల పైచిలుకు ఉద్యోగాలు పెండింగ్లో ఉన్నాయని అధికారంలోకి రాగానే ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకొని వాటితోపాటు కొత్త ఉద్యోగ రూపకల్పన చేసి నిరుద్యోగ్యాన్ని రూపుమాపాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం నియోజకవర్గ ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా పరిగ రాజు గోపి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, చేబ్రోలు బసవ పున్నయ్య, గజ్జల మల్లికార్జునరావు ,గజ్జల శ్రీనివాసరావు ,కోట కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు....

### భారత రాజ్యాంగమే సకల జనులకు రక్షణ....

### ఘనంగా పూలే అంబేద్కర్ జ్ఞానమాల...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగమే ఆదర్శమని బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,ఆలయ ఫౌండేషన్ తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణం లోని పూలే అంబేద్కర్ విగ్రహాలకు బిఎంఎస్, కేంద్ర కమిటీ అధ్యక్షులు, యాదగిరి సత్తయ్య, ఐఎన్టియుసి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, యాదగిరి సత్తయ్య, వడ్డేపల్లి దాస్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని ప్రత్యేక



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి భారత రాజ్యాంగమే కారణమన్నారు, సకల జనులకు రక్షణగా ఉన్న, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. త్యాగధనులైన మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గ్రామ గ్రామానికి అన్ని వర్గాలకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ, చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. అన్ని వర్గాలను కలుపుకొని పోయేందుకు కృషి చేయాలని అందుకు తమ వంతుగా సహకారాన్ని అందిస్తామన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, అధ్యక్షతన



జరిగిన కార్యక్రమంలో... ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ఆలయ ఫౌండేషన్ సీఈవో, తీట్లరమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కో కన్వీనర్లు, దుబాసి బొందయ్య, ఆకునూరి బాలా అంకుష్, గద్దల శశిభూషణ్, గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ కో కన్వీనర్, గొర్రె నర్సింగరావు, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఎ, కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, ఎన్టిపిసి జ్యోతి నగర్ అధ్యక్షులు దొమ్మటి శేఖర్, శివాజీ నగర్ అధ్యక్షులు పెరిక,రవి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు డాక్టర్ కొండ్ర దాస్, కాసిపేట పోచం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డన వ్యక్తులకు జరిమానా తో పాటుగా సామాజిక సేవ శిక్ష....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్టీపీసీ ఎస్సై టి. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో.. గత కొంతకాలంగా నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనదారులకు ఎస్సై కౌన్సెలింగ్ చేశారు. తర్వాత వారిని ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకట్



సచిన్ రెడ్డి ముందు హాజరుపరుచగా, 10 మందికి జరిమానా తో పాటుగా, గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం, పాటుగా ఆసుపత్రి ఆవరణ శుభ్రం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆదివారం వారితో హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ తో పాటుగా ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించడం జరిగిందని ఎన్టీపీసీ ఎస్ ఐ టి. ఉదయ్ కిరణ్ తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు కు అంబీరు శ్రీను ఆత్మీయ సత్కారం..!



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. కమాన్ పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర, ఐ. టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అంబీరు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ సయీద్ అన్వర్ తో కలిసి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ కో - అప్షన్ సభ్యులకు ఎం. డి ముస్తాక్ అహ్మద్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మన సింగనమల ఎమ్మార్వో ఆఫీస్ నందు భూ సమస్య పరిష్కారం కొరకు



నార్పల,(జనం రిపోర్టర్ ): మన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, పరిష్కరించుట కొరకు వస్తున్నారుఈనెల 6వ తేదీన సింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమండివిజన్ కు సంబంధించి సింగనమల తహసీల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ సింగనమల నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అనంతపురం, జనవరి : ఈనెల 06వ తేదీన సింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగనమల నియోజకవర్గానికి సంబంధించి సింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 06వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. సింగనమల నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు

## కాంగ్రెస్ హామీల అమలులో విఫలం

### -బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి

జూలపల్లి, (జనం రిపోర్టర్ ): రాష్ట్రంలో అధికారం లోకి రావడానికి అమలుకాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నట్టేట ముంచిందని బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం ఇష్టారీతిన దొంగ హామీలిచ్చి నిరుద్యోగులకు, రైతులకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులను సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, మెండే రాజయ్య, కొమ్మ ఐలయ్య, కళ్లెం దామోదర్ రెడ్డి, పెద్దోళ్ల ఐలయ్య, మెరుగు కనకన్నా, బుసారపు రవీందర్ గౌడ్, ఆవుల రాజు, కంచి శ్రీనివాస్, గడ్డం మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## మాంజా దారం ను ఉపయోగించరాదని లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్ లో తనిఖీలు



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే సంక్రాంతికి గాలిపటాలు ఎగిరేయడం కోసం ఉపయోగించే మంజను వాడరాదని గతంలోనే తెలియజేసిన సందర్భంలో. లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, మార్కండేయ కాలనీ మరికొన్ని ప్రాంతాలలో సంబంధిత షాపులలో మాంజా గురించి తనిఖీలు చేయడం జరిగింది. మాంజాను అమ్మిన, ఉన్నట్లయినా, గాలిపటాలని ఎగరవేసిన చట్ట ప్రకారం వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మాంజా వలన గాలిపటం ఎగరవేస్తున్నప్పుడు ఆ మాంజా కలిగిన దారము ఎవరికైనా తగిలినా ప్రాణాలు పోయే ప్రమాదం జరుగును, కావున ఎవరు కూడా మాంజా దారం ను ఉపయోగించరాదని అకస్మాత్తుగా తనిఖీలు చేయడం జరుగుతుందని, షాపులో యజమానులు కానీ, ఔత్సాయకులు గాని గమనించాలని వన్ టౌన్ పోలీస్ వారు విజ్ఞప్తి చేచారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే సత్యం కు క్షీరాభిషేకం




చొప్పదండి(జనం రిపోర్టర్ ):అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనుల కొరకై భారీగా నిధులు మంజూరు చేసినందుకుగాను వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు అన్నారు.చొప్పదండి అభివృద్ధి ప్రదాత చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి పట్టణానికి 56.50 లక్షల రూపాయిలు నిధులు మంజూరు చేసినందుకు గాను పట్టణం లోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, గుర్రంరాజేందర్ రెడ్డి, వొల్లాల కృష్ణహరి, దూస కైలాసపతి, మావురపు రాములు, మునిగాల సుధాకర్, తొడేటి డేవిడ్, నేరుమట్ల మల్లేశం, చిల్ల ఐలయ్య, నూనె చందు, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, జాడి రాజు, పెద్ది శ్రీనివాస్, యామ తిరుపతి, మచ్చ రమేష్,గుంటి స్వరూప, పాలూరి ప్రసాద్, కొట్టే చంద్రయ్య, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్, రజాక్,ఎస్ కె మస్తాన్, గంగాధర్, గంగరాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ ల ఓబీలలో స్థానికులకు 80% ఉద్యోగాలు ఇవ్వాలని హై కోర్ట్ ఆర్డర్ ఇచ్చిన దిక్కరిస్తున్న సఓబి కంపనిల యాజమాన్యాలు...

### సింగరేణి సింఎండి పేషి లో వినతి పత్రం అందజేసిన మద్దెల దినేష్....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. సింగరేణి ఆర్జి-1 పరిధిలోని గోదావరిఖని ప్రాంతంలోని ఓసిపి -5 ప్రభావిత ప్రాంతం అయిన 33వ డివిజన్ సింగరేణి యాజమాన్యమే దత్తత తీసుకొని డివిజన్ అభివృద్ధి కి పాటుపడాలని, హైద్రాబాద్ లోని సింగరేణి భవన్ లో సింఎండి బలరాం గారి పెషి లో మద్దెల దినేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ.. ఓసిపి-5 ప్రభావిత ప్రాంతం అయిన 33వ. డివిజన్ లో అనేక సమస్యలతో, వివిధ సౌకర్యాలు లేక కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున సంక్షేమం పై దృష్టి సారించాలని, ముఖ్యంగా నూతన రోడ్లు వేయాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య తీర్చాలని అలాగే సింగరేణి సెక్టార్ -2 కమ్యూనిటీ హాల్ ని మిని బ్యాంకెట్ హాల్ గా మార్చాలని, దాని ముందు గల ఖాళీ స్థలం సింగరేణి పార్క్ ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్ వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, బోరింగ్లు ఏర్పాటు చేయాలని కోరామన్నారు.ఓపెన్ కాస్ట్ ల అనుబంధంగా ఉన్న ఓబీ కంపెనీలలో స్థానికేతరులు కాకుండా స్థానికులకే 80% ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని మా వంతుగా హైకోర్టును ఆశ్రయిస్తే హైకోర్టు 80% స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశాలు జారీచేసి ఆర్డర్ ఇచ్చిన కానీ, వాటిని అమలు చేయడంలో ఓబి కంపెనీల యాజమాన్యాలు, కొంతమంది సింగరేణి అధికారులు పట్టించుకోకుండా అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై వారికి సహకరిస్తూ, వారు చెప్పిన వారికే ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని, ఇలానే పునరావృతం అయితే మరల హై కోర్టులో కన్టెప్ట్ వేయడం జరుగుతుందన్నారు.సింగరేణి యాజమాన్యమే ప్రభావిత ప్రాంతాలలో పాటు హిందూ స్మశానంలో దురదృష్టవశాత్తూ ఎవరైన మృతి చెందితే ఉచితం దహన సంస్కారాలు నిర్వహించాలని, సింఏం డి ని కోరామని దినేష్ తెలిపారు.

## ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల కు సదుపాయాలు కల్పించాలి...

### ఢిల్లీలో హెచ్ఆర్ డైరెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 05. రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సదుపాయాలు కల్పిస్తూ, రామగుండం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఢిల్లీలో హెచ్ఆర్ డైరెక్టర్ ని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఎన్టిపిసి ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వయోపరిమితి 60 సంవత్సరాల పేరిట అనేక మందిని తొలగిస్తున్నారని, ఇందులో ఫిట్నెస్ ఉన్న కార్మికులకు 65 సంవత్సరాల పాటు కొనసాగించేల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కోరారు.ఈ మేరకు ఆదివారం రోజున ఎన్టిపిసి కార్పొరేట్ సెంటర్ కార్యాలయం ఢిల్లీలో హెచ్ఆర్ డైరెక్టర్ జాడ్లీ ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలసి వినతిపత్రం అందజేశామని అన్నారు.ఎన్టిపిసి ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వయోపరిమితి 60 సంవత్సరాల పేరిట అనేక మందిని తొలగిస్తున్నారని ఇందులో ఫిట్నెస్ ఉన్న కార్మికులకు 65 సంవత్సరాల పాటు కొనసాగించాలని కోరారు కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన వైద్య సౌకర్యాలు అందడం లేదని స్థానికంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలకు వైద్య సదుపాయం అందించాలని,అదేవిధంగా కార్మికుల పిల్లల చదువుల కోసం కార్పొరేట్ తరహాలో ఇంగ్లీష్ మీడియం స్కూలు ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలతో పాటు స్థానిక యువత క్రీడాకారులకు అన్ని సదుపాయాలతో కలిగి ఉన్న స్టేడియంలో నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని, ఎన్టిపిసి పరిధిలోని టి జి ట్రాన్స్కో కు చెందిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను తొలగించాలని, రాజీవ్ రహదారి మెయిన్ రోడ్ లో గల సర్వీస్ రోడ్లను రామగుండం తాసిల్దార్ కార్యాలయం వరకు సౌకర్యం కలిగించే విధంగా పొడిగించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మైనార్టీ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా పాల్గొన్నారు.

# వన్యప్రాణులకు స్మగ్లింగ్ ముప్పు



### ప్రమాదంలో ఏనుగులు, తాబేళ్లు, పంగోలిన్, జింకలు
### పులులు, బల్లులు, నక్షత్ర తాబేళ్లు, బుల్‌బుల్ పిట్టల్నీ వదలని వేటగాళ్లు
### వాటి శరీర భాగాల కోసం క్రూరంగా వేటాడుతున్న వైనం
### ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి
### ఏడాదిలోనే దేశవ్యాప్తంగా 40కిపైగా కేసులు
### ఎంత కఠిన చట్టాలున్నా ఆగని స్మగ్లింగ్

వన్యప్రాణుల అక్రమ రవాణా మన దేశంలో అంతకంతకూ పెరిగిపోతోంది. ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దులు, ఎయిర్‌పోర్టుల ద్వారా వన్యప్రాణుల అక్రమ రవాణా జరుగుతున్నట్టు గుర్తించారు. దీనికి చెన్నై, ముంబై ఎయిర్‌పోర్టులు కీలక హబ్‌లుగా మారాయని వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో చెబుతోంది. ఈ ఏడాదిలో అక్రమ రవాణాకు సంబంధించి 40కిపైగా కేసులు నమోదయ్యాయి. వన్యప్రాణుల దంతాలు, విడిభాగాలు, చర్మానికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉండటంతో అక్రమ రవాణా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా జరుగుతోంది. ప్రధానంగా రైనో (ఖడ్గమృగం) కొమ్ము, పులి శరీర భాగాలు సంప్రదాయ ఔషధాల తయారీకి వినియోగిస్తారు. వాటి మాంసాన్ని కొన్నిచోట్ల తింటారు కూడా.

### అతిపెద్ద వ్యవస్థీకృత నేరాల్లో నాలుగోది

అడవి జంతువుల అక్రమ రవాణా వల్ల ప్రపంచవ్యాప్తంగా పర్యావరణం దెబ్బతినడంతోపాటు జీవవైవిధ్యం సమతుల్యత లోపిస్తోంది. ఆర్థిక వ్యవస్థలపైనా దీని ప్రభావం పడుతోంది. అక్రమ రవాణా అనేక దేశాలలో విస్తరించింది. రక్షిత వన్యప్రాణులను వేటాడటం, స్మగ్లింగ్ చేయడం, చట్టవిరుద్ధంగా సేకరించడం, పట్టుకోవడం వంటివి నిరాటంకంగా జరుగుతోంది. డ్రగ్స్, మానవ అక్రమ రవాణా, నకిలీల తర్వాత నాలుగో అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరంగా వన్యప్రాణుల అక్రమ రవాణా కొనసాగుతున్నట్టు గుర్తించారు. ఈ అక్రమ రవాణా విలువ సంవత్సరానికి రూ.1,500 కోట్లు ఉంటుందని వైల్డ్ లైఫ్ నిపుణులు చెబుతున్నారు. వన్యప్రాణుల అక్రమ రవాణా జరుగుతున్న టాప్-20 దేశాల్లో మన దేశం ఒకటి. విమానాల ద్వారా అక్రమ రవాణా జరుగుతున్న టాప్-10 దేశాల్లో మన దేశం కూడా ఉండటం గమనార్హం.

### ఏనుగుదంతాలదే మొదటి స్థానం

స్మగ్లింగ్ ఇన్ ఇండియా నివేదిక ప్రకారం భారతదేశం నుంచి అత్యధికంగా అక్రమ రవాణా అవుతున్నవి ఏనుగు దంతాలు. ఆ తర్వాత తాబేళ్లు. వీటిలో నక్షత్ర తాబేళ్ల స్మగ్లింగ్ ఎక్కువగా జరుగుతోంది. ఖడ్గమృగం కొమ్ముల వ్యాపారం కూడా పెరిగింది. ఇటీవల కాలంలో పాంగోలిన్ వేట, అక్రమ రవాణాకు మన దేశం ప్రధాన కేంద్రంగా మారింది. పులుల శరీర భాగాల వ్యాపారం కూడా యథేచ్ఛగా కొనసాగుతోంది. స్నేక్‌హెడ్ ఫిష్, జీబ్రా లోచ్ వంటి అలంకార చేపలను లైవ్ అక్వేరియంలో ఉంచడం కోసం అక్రమ రవాణా చేస్తుండడంతో వాటి సహజ ఆవాసాలు అంతరించిపోతున్నాయి. వీటితోపాటు నక్కలు, ఎలుగుబంట్లు, చిరుతలు, ముంగిసలు, కప్పలను అక్రమంగా రవాణా చేసి వాటి శరీర భాగాలను ఔషధాల తయారీలో వినియోగిస్తున్నారు.

### రవాణా జరిగే రూట్లు

మనదేశంలోనూ, మన దేశం నుంచి ఇతర దేశాల్లోకి వన్యప్రాణుల అక్రమ రవాణా ప్రధానంగా రెండు మార్గాల ద్వారా జరుగుతున్నట్టు గుర్తించారు. ఈశాన్య ప్రాంతంలోని పొడవైన అంతర్జాతీయ సరిహద్దు ద్వారా ఎక్కువ రవాణా జరుగుతుండగా, విమానాశ్రయాల ద్వారా రెండో మార్గంలో జరుగుతోంది. దిమాపూర్, గౌహతి, ఇంఫాల్ వంటి ఈశాన్య నగరాల నుంచి నేపాల్, మయన్మార్, చైనా సరిహద్దుల్లో ఖడ్గమృగాల కొమ్ములు, పులి భాగాలు, పాంగోలిన్ పొలుసుల అక్రమ రవాణా విపరీతంగా జరుగుతున్నట్టు గుర్తించారు. ఇండియా-బంగ్లాదేశ్ సరిహద్దులో పక్షులు, సరీసృపాల అక్రమ రవాణా కూడా చాలా ఎక్కువగా ఉంది. నక్షత్ర తాబేళ్లు ప్రపంచంలోనే అత్యధికంగా రవాణా అవుతున్న వన్యప్రాణులు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల నుంచి వీటిని థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియాకు విమానాల ద్వారా సరఫరా చేస్తున్నారు. విమానాల్లో తీసుకెళ్లే లగేజీల రూపంలో 50 శాతానికిపైగా రవాణా ఎక్కువగా జరుగుతోంది. మరో 15 శాతం రవాణా ఎయిర్ కార్గో ద్వారా జరుగుతోంది. చెన్నై, కోల్‌కతా, ముంబై, ఢిల్లీ ఎయిర్‌పోర్టుల్లో తరచూ ఇలాంటి కేసులు నమోదవుతున్నాయి.

### ఇవీ కారణాలు


ప్రపంచంలో 8 శాతం వన్యప్రాణులు మన దేశంలో ఉండగా.. అధిక జనాభా వల్ల వన్యప్రాణుల ఉత్పత్తులు మన మార్కెట్లలోకి సులభంగా ప్రవేశిస్తున్నాయి. ఒకసారి మార్కెట్లలోకి వచ్చిన తర్వాత వాటిని గుర్తించడం అసాధ్యంగా మారుతోంది. చైనా, మయన్మార్, పలు ఆగ్నేయాసియా దేశాలతో సరిహద్దులు ఉండడం, పెరుగుతున్న విమానయాన మార్కెట్, వేగంగా విస్తరిస్తున్న విమానాశ్రయాలు, సోషల్‌మీడియాను కూడా ఆన్‌లైన్ మార్కెట్లుగా ఉపయోగిస్తుండడంతో అక్రమ రవాణా పెరిగిపోతోంది.

# మానవాళికి ప్రకృతి శాపం!



'వాతావరణం కూడా ప్రభుత్వాల వంటిదే. అదెప్పుడూ చెడ్డగానే ఉంటుంది' అంటాడు బ్రిటిష్ వ్యంగ్య రచయిత జెరోమ్ కె. జెరోమ్. అది ముమ్మాటికీ నిజం. దేశంలో గత 123 ఏళ్లలో కనీవినీ ఎరగనంత స్థాయి ఉష్ణోగ్రతలు నిరుడు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) చేసిన ప్రకటన హడలెత్తిస్తోంది. అంతేకాదు... వచ్చే ఏడాది సైతం రికార్డులు బద్దలయ్యే అవకాశం లేకపోలేదని హెచ్చరిస్తోంది. మనదేశం మాత్రమే కాదు... ప్రపంచవ్యాప్తంగా కూడా నిరుటి ఉష్ణో గ్రతలు అధికంగానే ఉన్నాయని వివిధ దేశాల వాతావరణ విభాగాల ప్రకటనలు చూస్తే అర్థమవుతుంది. మన పొరుగునున్న చైనాలో 1961 నుంచీ పోల్చిచూస్తే గత నాలుగేళ్ల ఉష్ణోగ్రతలు చాలా చాలా ఎక్కువని అక్కడి వాతావరణ విభాగం తెలియజేసింది. నిజానికి 2024లో ప్రపంచ ఉష్ణో గ్రతల స్థితిగతులపై ఐక్యరాజ్యసమితి అనుబంధ ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యుఎంఓ) ఇంకా అధికారిక నివేదిక విడుదల చేయలేదు. అందుకు మార్చి వరకూ సమయం ఉంది. కానీ ఈలోగా కొన్ని కొన్ని అంశాల్లో వెల్లడైన వాతావరణ వైపరీత్యాలను అది ఏకరువు పెట్టింది. అవి చాలు... మనం ఆందోళన పడటానికి! వాటి ప్రకారం- నిరుడు జనవరి నుంచి సెప్టెంబర్ నెలలమధ్య ప్రపంచ ఉష్ణోగ్రతలు పారిశ్రామికీకరణకు ముందు కాలం నాటికంటే సగటున 1.54 డిగ్రీల సెల్సియస్ అధికం. అలాగే అంటార్కిటిక్ సముద్రంలో మంచు పలకలు మునుపటితో పోలిస్తే అధికంగా కరుగుతున్నాయి. ఉగ్రరూపం దాల్చిన వాతావరణం వల్ల నిరుడు మరణాలు, ఆర్థిక నష్టాలు కూడా బాగా పెరిగాయి. సాగర జలాల ఉష్ణోగ్రతలు అధికమయ్యాయి. సముద్ర మట్టాలు ఉన్నకొద్దీ పెరుగుతున్నాయి. నిరుడు ప్రపంచవ్యాప్తంగా రికార్డయిన 29 వాతావరణ ఘటనలను విశ్లేషిస్తే అందులో 26 కేవలం వాతావరణ మార్పులవల్ల జరిగినవేనని తేలిందని డబ్ల్యుఎంఓ తెలిపింది. ఈ ఉదంతాల్లో 3,700 మంది మరణించగా, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని వివరించింది. స్వర్గనరకాలు మరెక్కడో లేవు... మన ప్రవర్తన కారణంగా ఆ రెండూ ఇక్కడే నిర్మితమవుతా యంటారు. వాతావరణం విషయంలో ఇది ముమ్మాటికీ వాస్తవం. మానవ కార్యకలాపాలే వాతా వరణ వైపరీత్యాలకు మూలకారణం. నూతన సంవత్సర సందేశంలో గత దశాబ్దకాలపు వార్షిక ఉష్ణోగ్రతలన్నీ రికార్డు స్థాయివేనని సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. ఈ వినాశకర దోవ విడనాడాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన శాస్త్రం విస్తరిస్తోంది. వినూత్న ఆవిష్కర ణలు అందుబాటులోకొస్తున్నాయి. కానీ వీటిని చూసి విర్రవీగి, ప్రకృతి చేస్తున్న హెచ్చరికలను పెడ చెవిన పెట్టిన పర్యవసానంగా అది ఉగ్రరూపం దాలుస్తోంది. ప్రకృతి చెప్పినట్టు వింటూ అది విధించిన పరిమితులను శిరసావహించాలి తప్ప దాన్ని నిర్లక్ష్యం చేస్తే వినాశనం తప్పదని ఏటా వెలువడే నివేదికలు హెచ్చరిస్తూనే ఉన్నాయి. కానీ వినేదెవరు? లాభార్జనే తప్ప మరేమీ పట్టని పరిశ్రమలు, అభివృద్ధి పేరిట ఎడాపెడా అనుమతులు మంజూరు చేస్తున్న పాలకులు, వాతావరణం నాశనమవు తున్నదని గ్రహించే చైతన్యం లోపించిన ప్రజలు పర్యావరణ క్షీణతకు దోహదపడుతున్నారు. అయి దేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో పర్యావరణ పరిరక్షణ అంశం ఏనాడూ ప్రస్తావనకు రాదు. మన దేశంలోనే కాదు... ప్రపంచంలో వాతావరణ శిఖరాగ్ర సదస్సుల వంటివి నిర్వహించినప్పుడు తప్ప మరెక్కడా పర్యావరణం గురించి చర్చ జరగటం లేదు. ఇది ప్రకృతి విధ్వంసానికి పాల్పడే పారిశ్రామికవేత్తలకూ, పాలకులకూ చక్కగా ఉపయోగపడుతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి జరగాల్సిందే. అందుకవసరమైన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ అభివృద్ధి అవసరాల కోసం పర్యావరణాన్ని బలిపెట్టే విధానాలు మొత్తంగా మానవాళికే ప్రమాదకరం. పర్యావరణ ముప్పు ముంచుకొస్తున్నదనే విషయంలో ఎవరూ పెద్దగా విభేదించటం లేదు. కానీ దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలే నత్తనడకన ఉంటున్నాయి. ప్రపంచంలో కర్బన ఉద్గా రాల తగ్గింపునకు 2015 పారిస్ శిఖరాగ్ర సదస్సు నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. చెప్పాలంటే ఆ దిశగా ఎంతోకొంత అడుగులేస్తున్నది మనమే. ఆ శిఖరాగ్ర సదస్సు 2050 నాటికి భూతాపం పెరుగుదలను 2 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ నిలువరించాలన్న సంకల్పాన్ని ప్రకటించింది. అయితే దాన్ని చేరుకోవటానికి వివిధ దేశాలు ఇచ్చిన హామీలు ఏమాత్రం సరిపోవన్నది శాస్త్రవేత్తలు చెబుతున్న మాట. వాతావరణానికి తూట్లు పొడవటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సంపన్న రాజ్యాలు బడుగు దేశాలకు హరిత ఇంధన సాంకే తికతలను అందించటంలో, అందుకవసరమైన నిధులు సమకూర్చటంలో ముఖం చాటేస్తున్నాయి. వాతావరణ మార్పుపై చెప్తున్నదంతా బోగస్ అనీ, పారిస్ ఒడంబడిక నుంచి తాము వైదొలగు తున్నామనీ అమెరికాలో క్రితంసారి అధికారంలోకొచ్చినప్పుడే ప్రకటించిన ట్రంప్... ఈసారి కూడా ఆ పనే చేస్తారు. ప్రపంచ దేశాల మాటెలావున్నా ఈ ఏడాది సైతం ఉష్ణోగ్రతలు భారీగా నమోదుకావొచ్చన్న సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని రిజర్వ్ బ్యాంక్ మొదలుకొని అన్ని ప్రభుత్వ శాఖలూ, విభాగాలూ అట్టడుగు స్థాయివరకూ తగిన వ్యూహాలు రూపొందించుకోవాలి. మండే ఎండలు మాత్రమే కాదు... జనావాసాలను ముంచెత్తే వరదలు కూడా ఎక్కువే ఉంటాయి. ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను గరిష్ట స్థాయిలో ఉంచటానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేసుకోవాలి. బాధిత ప్రజానీకానికి సాయం అందించటానికి అవసరమైన వనరులను సమీకరించుకోవాలి.

# బ్రెయిలీ లిపి అంటే ఏమిటి? ఎలా ఆవిష్కృతమయ్యింది?



అంధులు.. దృష్టిదోషమున్నా మనసుతో లోకాన్ని చూసేవారు. ఊహలతో, ఊసులతో ప్రపంచాన్ని వీక్షించేవారు. వీరు సమాజంతో సంబంధాలు నెరవేర్చేందుకు ఏర్పడినదే బ్రెయిలీ లిపి. ఇది అంధులకు వరంలాంటిదని చెప్పుకోవచ్చు. ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని ప్రతీఏటా జనవరి 4న జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా దృష్టిలోపంతో జీవితం గడుపుతున్న వారికి ఈ రోజు ఎంతో ప్రత్యేకమైనది. లూయిస్ బ్రెయిలీ అనే మహనీయుని పుట్టినరోజు సందర్భంగా బ్రెయిలీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈయనే బ్రెయిలీ లిపిని ఆవిష్కరించారు. బ్రెయిలీ లిపి అనేది అంధులు చదవడానికి, రాయడానికి ఉపయోగించే భాష. పుట్టుకతోనో, లేదా ఇతరత్రా కారణాలతో కంటి చూపు కోల్పోయిన వారు చదువుకు దూరమవకుండా ఉండేందుకే ఈ బ్రెయిలీ లిపిని రూపొందించారు. అంధత్వంతో బాధపడుతున్న వారు తమ స్వశక్తితో సమాజంలో ఇతరులతో సమానంగా నిలిచేందుకు బ్రెయిలీ లిపి దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా దృష్టిలోపంతో సతమతమవుతున్నవారికి లూయిస్ బ్రెయిలీ తన ఆవిష్కరణతో మార్గదర్శిగా నిలిచారు. లూయిస్ బ్రెయిలీ జీవించి ఉన్నప్పుడు దక్కని గౌరవం అతని మరణాంతరం దక్కింది. ఆయన పుట్టినరోజును ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా జరపుకోవడమే ఆయనకు దక్కిన అత్యున్నత గౌరవం. లూయిస్ బ్రెయిలీ 1809, జనవరి 4న ఫ్రాన్స్‌లోని కూప్రే అనే గ్రామంలో జన్మించారు. అతని తండ్రి పేరు సైమన్ రాలీ బ్రెయిలీ. అతను నాటిరోజుల్లో రాజ గుర్రాలకు జీనులు తయారు చేసేవాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో లూయిస్ తన మూడేళ్ల వయసు నుండే తన తండ్రితో కలిసి పని చేయాల్సి వచ్చింది. ఈ సమయంలో జరిగిన ఒక ప్రమాదంలో ఒక కత్తి అతని ఒక కన్నుకు గుచ్చుకుని, అతని చూపు దెబ్బతింది. కొద్దికాలానికి మరో కంటి చూపు కూడా పోయింది. సరైన వైద్యం అందక లూయిస్ ఎనిమిదేళ్ల వయసులోనే పూర్తిగా చూపు కోల్పోయాడు. తరువాత లూయిస్ బ్రెయిలీ అంధుల పాఠశాలలో చేరాడు. చీకట్లో కూడా మెసేజ్‌లను చదవడంలో సహాయపడే సైనిక కోడ్ గురించి లూయిస్‌కు బాగా తెలుసు. అంధుల కోసం అలాంటి స్క్రిప్ట్ రూపొందించాలనే ఆలోచన అతని మదిలో మెదిలింది. దీంతో అతను బ్రెయిలీ లిపిని రూపొందించారు. ఇది అంధులు చదవడానికి, రాయడానికి ఉపయుక్తమయ్యే ఒక స్పర్శ కోడ్. ఈ లిపి కోసం ఎంబోస్డ్ పేపర్‌ను వినియోగిస్తారు. దానిపై ఉ?న్న చుక్కలను స్పర్శిస్తూ చదవవచ్చు. బ్రెయిలీ లిపిని టైప్‌రైటర్‌తో సమానమైన బ్రెయిల్‌రైటర్ ద్వారా రాయవచ్చు. ఇదేకాకుండా స్టైలస్, బ్రెయిలీ స్లేట్ ఉపయోగించి కూడా రాయవచ్చు. బ్రెయిలీ లిపిలో ఉపయోగించే చుక్కలను సెల్ అని అంటారు. ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ వెలువరించిన నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సుమారు 39 మిలియన్ల మంది అంధత్వంతో బాధపడుతున్నారు. సుమారు 253 మిలియన్ల మంది దృష్టిలోపానికి గురయ్యారు. దీనిని గుర్తించిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2018లో లూయిస్ బ్రెయిలీ జన్మదినమైన జనవరి 4న ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని జరుపుకోవాలని తీర్మానం చేసింది. అదిమొదలు ప్రతీయేటా జనవరి 4న ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

## అన్నదాతలంటే అంత చులకనా?

### (విశ్లేషణ)

పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత, క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడు 70 ఏళ్ల జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. . పంజాబ్ హర్యానా సరిహద్దు లోని ఖనౌరీ శిబిరం వద్ద ఆయన దీక్ష ప్రారంభించడంతో రైతులు గత కొన్నాళ్లుగా సాగిస్తున్న ఆందోళన కొత్త మలుపు తిరిగి మరింత బలోపేతం అయింది. రానురాను ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. దీనికి గురువారం ( జనవరి 2) వరకు గడువు పెట్టింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇదే సమయంలో దల్లేవాల్ నిరశన దీక్షకు సుప్రీం కోర్టు జోక్యంతో బ్రేక్ పడుతోందన్న తప్పుడు అభిప్రాయం దుమారం రేపింది. ఈ అపనింద పడడంతో పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. తాము దల్లేవాల్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నాం తప్ప ఆయన నిరశన దీక్షకు ఎక్కడా బ్రేకు వేయలేదని వైద్యం తీసుకుంటూ నిరశన దీక్ష సాగించవచ్చని స్పష్టం చేసింది. ఇది అందరికీ తెలియజెప్పాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉండగా తమ డిమాండ్లకు కేంద్రం ఒప్పుకుంటేనే దల్లేవాల్ నిరసన దీక్షను విరమిస్తారని రైతు నాయకులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకుచట్టబద్ధత , మూడు వ్యవసాయ చట్టాలపై గతంలో ఆందోళన సాగించిన రైతులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం ఇవన్నీ నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, భారతీయ కిసాన్ యూనియన్( ఏక్తా యుగ్రహాన్ ) తదితర ప్రధానవ్యవసాయ సంఘాలు ఎంతగా అభ్యర్థించినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి చొరవ కనిపించ లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి హామీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం రైతులపై కపట ప్రేమ నాటకమే. డై అమోనియం పాస్ఫేట్ ఎరువుపై అదనపురాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. ఇక ప్రధాని మోడీ అమాంతం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. సేద్యానికి ఎరువులు అవసరమే కానీ, పండించిన పంటలే గిట్టుబాటు ధరకు అమ్ముడు పోనప్పుడు ఎరువుల సబ్సిడీ వల్ల రైతులకు ఏం కలిసివస్తుంది ? గతంలో కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలను నిరసిస్తూ రైతులు సాగించిన ఉద్యమాన్ని కేంద్రం ఎంతగా ఉక్కుపాదం మోపి అణగదొక్కిందో, ఎలా నేరస్థులను చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం పిల్లి రొయ్యల మొలతాడు కట్టుకుని రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. ఆనాడు రైతుల ఆగ్రహానికి బెంబేలెత్తిన మోడీ సర్కారు అప్పటికప్పుడు ఆ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశ పెట్టేందుకు పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్తపాలసీ కాపీలు పంపారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపిస్తుండటంలో వాస్తవం లేకపోలేదు. నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనిని దృష్టిలో పెట్టుకునే కేజ్రీవాల్ దాని గుట్టుబయటపెట్టారు. అయితే విధానపరమైన అంశాలు, శాంతిభద్రతలు, రాజకీయాలు ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్టు విధించిన గడువు , మార్గదర్శకాలు ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో అన్నది చర్చకు వస్తోంది. కోర్టులు ఇందులో జోక్యం చేసుకొనే సంగతి ఎలా ఉన్నా ప్రభుత్వాలు మాత్రం తమవంతు బాధ్యతగా, ఇలాంటి ఆందోళనలకు పరిష్కారం చూపించడమే సమంజసం. రైతుల డిమాండ్లు ప్రభుత్వం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి తోడు వ్యవసాయ సంక్షోభం బహుముఖాలుగా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెలలు, సంవత్సరాల పాటు శాశ్వతంగా రైతులు ధర్నాలు, నిరసనలు కొనసాగించడం , ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దేశానికి నష్టమే. దల్లేవాలా దీక్ష విరమించాలని వస్తున్న అభ్యర్థనలను ఆయన మద్దతుదారులు పక్కన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలా అభ్యర్థనలు చేస్తున్నవారు ప్రభుత్వ ఏజెంట్లన్న ముద్ర పడుతోంది. అలాగే కొందరి ఒత్తిళ్ల వల్ల దల్లేవాల్ దీక్షను కొనసాగిస్తున్నారన్న ఆపోహలకు తావీయరాదు. దల్లేవాల్ ఒంటరిగా దీక్ష చేయడం కన్నా ఉమ్మడిగా కొంతమంది రైతులతో కలిసి దీక్ష కొనసాగించడం ఆయన ఆరోగ్యానికి భద్రత కలిగిస్తుందని కొందరు రైతు నాయకులు సలహాలు ఇస్తున్నారు. వీటిని దల్లేవాల్ వర్గీయులు పరిశీలన లోకి తీసుకోవడం అవసరం. ఈ పరిస్థితుల్లో దల్లేవాలా ఆరోగ్యానికి ఎలాంటి ముప్పుకలగబోదని . హర్యానా, పంజాబ్ , కేంద్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వడం తక్షణ కర్తవ్యం. ఇదిలా ఉండగా, రైతులతో చర్చలు ఎప్పుడు ప్రారంభిస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాను మీడియా ప్రశ్నించగా, సుప్రీం కోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. అంటే కేంద్ర అధిష్ఠాన కటాక్షం పైనే అంతా ఆధారపడి ఉందన్న మాట!

## ఏపీ నడిబొడ్డున హైందవ శంఖారావం...

# కమల వికాసమేనా ?



బీజేపీ ప్రధానంగా తేడా గల పార్టీగా చెప్పుకుంటుంది. ఆ పార్టీ మెజారిటీ వర్గం వైపు తాను ఉన్నాను అంటుంది. గడచిన నాలుగు దశాబ్దాలుగా బీజేపీ రాజకీయ ఎదుగుదల చూస్తే అందులో హిందుత్వ అన్నది ఒక ట్రంప్ కార్డుగా ఉంది అని విశ్లేషణకు ఉన్నాయి. ఈ దేశంలో మొత్తం 144 కోట్ల జనాభా ఉంటే వంద కోట్లకు పైగా హిందువులు ఉన్నారని వారి పక్షాన నినదించే ఏకైక పార్టీగా తాము ఉన్నామని బీజేపీ క్లెయిం చేసుకుంటోంది. ఉత్తరాదిన బీజేపీ హిందూత్వ నినాదం పెద్ద ఎత్తున పనిచేస్తోంది. దాని ఫలితంగానే వాజ్ పేయి మూడు విడతలుగా ఆరేళ్ల పాటు ప్రధానిగా పనిచేశారు. నరేంద్ర మోడీ రెండు విడతలుగా పదేళ్ళ పాటు పూర్తి స్థాయి ప్రధానిగా పనిచేసి మూడోసారి ప్రధానిగా రికార్డు నెలకొల్పారు. ఇపుడు బీజేపీ చూపు దక్షిణాది మీద ఉంది. కర్ణాటకలో కమలం బాగానే వికసిస్తోంది. ఇక కేరళలో ఒక ఎంపీ సీటుని సాధిచింది అక్కడ తన ప్రస్తానానికి పునాది వేసుకుంటోంది. తమిళనాడులో సైతం విపరీతంగా శ్రమిస్తోంది. తెలంగాణాలో ఏకంగా ఎనిమిది ఎంపీ సీట్లు సాధించిన బీజేపీ రేపటి అధికారం తనదేనని అంటోంది. ఈ క్రమంలో ఏపీలో కూడా బీజేపీ తన సత్తా చాటేందుకు చూస్తోంది. 2024 ఎన్నికల్లో కూటమిలో చేరి ఎనిమిది మంది ఎమ్మెల్యేలను ఆ పార్టీ గెలిపించుకుంది. అలాగే ముగ్గురు ఎంపీలు కూడా గెలిచారు. మొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలలో పదకొండు మంది ఎంపీలు బీజేపీకి లోక్ సభలో ఉండడం గ్రేట్ అనే చెప్పాలి. ఈ సంఖ్యను మరింతగా పెంచుకునేందుకు బీజేపీ చూస్తోంది. ఈ క్రమంలో విశ్వహిందూ పరిషత్ నిర్వహిస్తున్న హైందవ శంఖారావం బీజేపీ ఎదుగుదలకు బాటలు వేస్తుందా అన్న చర్చ అయితే సాగుతోంది. నిజానికి బీజేపీ కూడా సంఘ్ పరివారంలో భాగమే. అలాగే విశ్వహిందూ పరిషత్ కూడా అందులో మరో పరివారమే. ఈ నేపథ్యంలో హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం సభను నిర్వహించడం ద్వారా తెలుగు నాట రాజకీయ సమీకరణల మీద తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలు ఉన్నాయా అన్నది చర్చగా ఉంది. ఏకంగా అయిదు లక్షల మందితో నిర్వహించే ఈ సభకు కృష్ణాజిల్లా కేసరపల్లిని వేదికగా చేసుకున్నారు. ఏపీ రాజకీయ రాజధాని క్రిష్ణా జిల్లాలో నిర్వహించే ఈ సభను సుమారు 30 ఎకరాల స్థలంలో జరుపుతున్నారు. అలాగే దేశ వ్యాప్తంగా 150 మందికి పైగా స్వామీజీలు హాజరవుతున్నారు. ఇక ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి అంటే హిందూ ధార్మిక సంస్థలను ప్రభుత్వ పెత్తనం నుంచి వేరు చేయడం. వాటికి స్వయం ప్రతిపత్తి ఇచ్చి స్వయంగా నడుపుకునేలా చేయడం. ఇతర మతాల ప్రార్ధనా మందిరాలకు లేని ఈ నియంత్రణ కేవలం హిందువులకు చెందిన ఆలయాలకే వర్తింపచేయడమేంటని విశ్వహిందూ పరిషత్ ప్రశ్నిస్తోంది. అంతే కాదు ఈ మేరకు చట్ట సవరణ చేయాలని కోరుతూ జాతీయ స్థాయిలో ఒక ఉద్యమాన్ని చేపడుతోంది. అందులో భాగంగానే క్రిష్ణా జిల్లాలో నిర్వహించే హైందవ శంఖారావం అని చెబుతున్నారు. ఈ సమావేశం ద్వారా హిందువులలో ఐక్యత సాధించడం వారిని ఒక త్రాటి మీదకు తేవడం ముఖ్య లక్ష్యాలుగా చేసుకుంటున్నారు. ఇక ఏపీలో తన రాజకీయ ప్రభావం చూపించాలని బీజేపీ చూస్తోంది. హిందూత్వ నినాదంతోనే అది సాధ్యమని నమ్ముతోంది. దానికి అవసరమైన ఇంధనాన్ని ఈ మహా సభ సమకూరుస్తుందా అన్నదే చర్చగా ఉంది. ఏది ఏమైనా బీజేపీకి ఈ సభ ద్వారా వీలైనంతగా మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

## ఇప్పుడున్నవి సరిపోవా?

# ఏపీకి కొత్తగా 7 ఎయిర్ పోర్టులు




అవసరానికి తగ్గట్లుగా ఏర్పాట్లు ఎప్పటికైనా బాగుంటుంది. అందుకు భిన్నంగా వరుస పెట్టి ఏర్పాట్లు చేయటం..అవేవీ తగినట్లుగా సిద్ధం కాకపోవటం వల్ల ప్రయోజనం ఏమిటి? ఈ విషయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎందుకు పట్టటం లేదు. ఏపీకి ఇప్పుడు కావాల్సింది కొత్త ఎయిర్ పోర్టుల కంటే కూడా.. వాయు వేగంతో మెట్రో రైలు వ్యవస్థ సిద్ధం కావాలి. రాజధాని అమరావతి రూపుదిద్దుకోవాలి. ఇప్పటికే ఏపీలో బోలెడన్ని ఎయిర్ పోర్టులు ఉన్నాయి. తిరుపతి పక్కనే ఉండే రేణుగుంట.. కడప.. కర్నూలు.. విజయవాడకు సమీపంలోని గన్నవరం.. రాజమండ్రి.. విశాఖపట్నం ఉన్నాయి. వీటిల్లో కర్నూలుకు ఎప్పుడో ఒక విమానం వచ్చి వెళ్లే పరిస్థితి. పేరుకు ఇన్ని ఎయిర్ పోర్టులు ఉన్నా.. తెలంగాణలోని హైదరాబాద్ అంతర్జాతీయ ఎయిర్ పోర్టులో 20 శాతం రద్దీ కూడా ఏపీలోని అన్ని విమానాశ్రయాలకు కలిపినా ఉండని దుస్థితి. అలాంటప్పుడు ఎయిర్ ట్రాఫిక్ ను పెంచుకోవటం.. విమానాల సంఖ్యతో పాటు.. అదనపు వసతులు.. విస్తరణ మీద ఫోకస్ చేసుకోవాలే తప్పించి.. అదే పనిగా కొత్త ఎయిర్ పోర్టులతో పెద్దగా ప్రయోజనం ఉండదు.కానీ.. ఆ విషయాల్ని చంద్రబాబు పట్టించుకున్నట్లుగా లేదు. తాజాగా ఏపీలో మరో ఏడు కొత్త ఎయిర్ పోర్టులు రానున్నట్లుగా ప్రకటించి ఆశ్చర్యానికి గురి చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడు.. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ అధికారులతో సమీక్ష జరిపిన ఆయన..ఈ సందర్భంగా ఏపీకి వచ్చే కొత్త ఎయిర్ పోర్టు వివరాల్ని వెల్లడించారు.

రాష్ట్రంలో కొత్తగా వచ్చే 7 ఎయిర్ పోర్టులు ఎక్కడెక్కడ రానున్నాయంటే..

- కుప్పం
- దగదర్తి
- శ్రీకాకుళం
- తాడేపల్లి గూడం
- నాగార్జునసాగర్
- తుని
- అన్నవరం
- ఒంగోలు

శ్రీకాకుళంలో విమానాశ్రయ నిర్మాణానికి ఫీజిబిలిటీ సర్వే పూర్తైందని.. రెండు దశల్లో 1383 ఎకరాల్లో దీన్ని నిర్మిస్తామని.. ఇందుకు అవసరమైన భూమిని సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. దగదర్తిలో ఎయిర్ పోర్టును 1379 ఎకరాల్లో నిర్మించాలని నిర్ణయించారు. ?ఇందుకు 635 ఎకరాలు సేకరించారు.మిగిలిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒంగోలు ఎయిర్ పోర్టు నిర్మాణానికి 657 ఎకరాల్ని ప్రభుత్వం గుర్తించిందని.. దీనిపై అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. పల్నాడు జిల్లా నాగార్జునసాగర్ లో 1670 ఎకరాల్లో.. తాడేపల్లిగూడెంలో 1123 ఎకరాల్లో . తుని - అన్నవరం మధ్య ఎయిర్ పోర్టు నిర్మాణానికి 757 ఎకరాలు.. శ్రీసిటీలో ఎయిర్ స్ట్రిప్ ఏర్పాటు ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నట్లుగా చంద్రబాబుచెప్పారు. కుప్పంలో రెండో దశలోఎయిర్ పోర్టును నిర్మిస్తామన్న చంద్రబాబు.. మొదటి దశలో 683 ఎకరాలు.. రెండో దశలో 567 ఎకరాలను ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఇక.. గన్నవరం ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ భవనాన్ని కూచిపూడి డ్యాన్స్.. అమరావతి స్తూపం థీమ్ తో రూపొందించిన అక్రతులతో నిర్మించేందుకు సీఎం చంద్రబాబు ఓకే చెప్పారు. విమానాశ్రయ విస్తరణ.. కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనుల్ని ఆర్నెల్లలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే.. మరోవైపు దేశంలోని ఉత్తర భాగంలో చలి పంజాతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. దేశ రాజధాని ఢిల్లీతో పాటు పలు రాష్ట్రాల్లో పొగమంచు కమ్మేసింది. దీంతో.. విమాన.. రైల్వే సేవలకు అంతరాయం ఏర్పడింది. ఢిల్లీ ఎయిర్ పోర్టు విజిబిలిటీ సున్నాకు పడిపోవటంతో.. విమానాశ్రయంలో సేవల్ని తాత్కాలికంగా నిలిపేశారు. దీంతో దాదాపు 200లకు పైగా విమానాలు ఆలస్యంగానడుస్తున్నాయి. మరో 30 విమానాల్ని రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో పాటు..కోల్ కతా.. చండీగఢ్.. అమ్రత్ సర్.. జైపూర్ తో సహా పలు విమానాశ్రయాల్లో ఇలాంటి పరిస్థితే నెలకొందని చెబుతున్నారు. పొగ మంచు కారణంగా ఢిల్లీకి వెళ్లే దాదాపు 50 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీలో శనివారం తెల్లవారుజామున 10.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో.. వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జనవరి 8 నాటికి దేశ రాజధానిలో మంచుకురిసే అవకాశాలు ఉన్నట్లుగా వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఫార్ములా ఈ కారు రేస్ బాగా బిగుసుకుంటుందా?




మాజీ మంత్రి కేటీఆర్ అరెస్టు అయ్యేందుకు అవకాశం ఉందని భావిస్తున్న ఫార్ములా ఈ -కారు రేసింగ్ కు సంబంధించి ఇప్పటివరకు వెలుగు చూసిన వాదనకు భిన్నమైన వాదన ఒకటి తెర మీదకు వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో విషయం ఏమీ లేదని.. అంతా తూచ్ అనేలా అవుతుందన్నట్లుగా చాలా తేలిగ్గా తీసి పారేస్తున్నారు కేటీఆర్. అయితే.. ఈ వ్యవహారం లోతుల్లోకి వెళితే.. కొత్త విషయాలు వెలుగు చూడటమే కాదు.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇబ్బందులు ఎక్కువ అయ్యేందుకు బోలెడన్ని అవకాశాలు ఉన్నట్లుగా కనిపిస్తోంది.

తాజాగా వెలుగులోకి వచ్చిన కొత్త వాదనలోని అంశాల్ని చూస్తే..

- సివిల్ పనులు నిర్వహణే చేయాల్సిన ప్రభుత్వం అంతకు మించి అన్నట్లు ఎందుకు వెళ్లింది?
- ఎఫ్ఈవోకు చెల్లింపులు చేయాల్సిన స్పాన్సరర్.. పక్కకు తప్పుకోవటం ఏమిటి?
- చెల్లింపులతో సంబంధం లేకున్నా.. ఆ బాధ్యతను కేసీఆర్ సర్కారుకు ఎందుకు తలకెత్తుకుంది?
- ఈ రేసుతో సంబంధం లేని హెచ్ఎండీఏ రూ.46 కోట్లను ఎందుకు చెల్లింపులు జరిపినట్లు?
- ఆర్థిక శాఖ.. మంత్రివర్గం ఆమోదం లేకుండానే డాలర్లతో చెల్లింపులు ఎందుకు చేసినట్లు?
- రేసింగ్ ఒప్పందానికి నాలుగు నెలల ముందే పుట్టిన కంపెనీతో ఒప్పందం ఏంటి?
- గ్రీన్ కో డైరెక్టర్ల ప్రమోటర్లు.. పెయిడప్ క్యాపిటల్ రూ.2 లక్షలే కావటం ఏమిటి?
- ఎగ్జిబిషన్ ప్రచారానికి సంబంధించి ఏ మాత్రం అనుభం లేని వ్యక్తితో ఒప్పందం ఎందుకు చేసుకున్నట్లు? ఇలాంటి బోలెడెన్ని ప్రశ్నలు ఇప్పుడు తెర మీదకు వస్తున్నాయి. ఫార్ములా ఈ కారు రేసును హైదరాబాద్ లో నాలుగు విడతల్లో నిర్వహించటానికి పురపాలక శాఖ (అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ చేతుల్లోనే ఈ శాఖ ఉంది).. ఫార్ములా ఈ ఆర్గనైజేషన్ లు ఒప్పందం కుదుర్చుకున్నాయి. డీల్ ప్రకారం చూస్తే.. పురపాలక శాఖ పాత్ర చాలా పరిమితం. రేస్ ట్రాక్ నిర్మించటం.. ఇతర సివిల్ పనులు మాత్రమే పురపాలక వాఖ పని. రేస్ ను నిర్వహించాల్సింది ఫార్ములా ఈ ఆర్గనైజేషన్. ఈ వ్యవహారంలో తాను ప్రమోటర్ గా ఉంటానని.. అందుకు అయ్యే ఖర్చును తాను భరిస్తానంటూ ఏస్ నెక్ట్స్ జెన్ అనే సంస్థ ముందుకు వచ్చింది. రేస్ కమర్షియల్ యాక్టివిటీ మొత్తం తానే చూసుకుంటానని చెప్పింది. దీంతో.. ఈ మూడు పార్టీల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ప్రమోటర్ తప్పుకుంటే.. ఆ బాధ్యత ప్రభుత్వానిదని.. ఎఫ్ఈవోకు చెల్లించాల్సిన డబ్బులను ప్రభుత్వమే చెల్లించాలన్న నిబంధన ఎక్కడా లేదు. %ూశ్రీంశీ =ఝు౧% - ఆ దేశ ప్రధాని ఆస్తుల లెక్క తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే అయితే.. రెండో విడత రేస్ నిర్వహణ వేళ స్పాన్సరర్ (ఏస్ నెక్ట్స్ జెన్) తప్పుకుంది. దీంతో.. ప్రభుత్వం స్పాన్సరర్ పాత్రలోకి వెళ్లటమే ఈ కేసు మొత్తంలో కీలకంగా చెబుతున్నారు. ప్రస్తుతం ఏసీబీ ఫోకస్ కూడా ఈ అంశం మీదే ఉంది. తనకు సంబంధం లేని స్పాన్సరర్ గా ప్రభుత్వం ఎందుకు మారింది? అసలు ఈ కంపెనీ బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? అన్నది చూస్తే.. కేవలం రూ.2 లక్షల మూలధనంతో కంపెనీ ఏర్పాటైంది. ఇక్కడే మరో ఆసక్తికర అంశం బయటకు వచ్చింది. ఈ డీల్ కుదుర్చుకోవటానికి నాలుగు నెలల ముందే ఈ కంపెనీని ఏర్పాటు చేవారు. అది కూడా గ్రీన్ కోలో డైరెక్టర్లుగా ఉన్న వ్యక్తులు వ్యక్తిగత హోదాలో ఈ కంపెనీని ఏర్పాటు చేశారు. కంపెనీ డైరెక్టర్లుగా అనిల్ కుమార్ చలమలశెట్టి, మహేశ్ కొల్లి ఉన్నారు. వీరిద్దరూ దేశంలోనే అతి పెద్ద ఎనర్జీ సంస్థ అయిన గ్రీన్ కోలో డైరెక్టర్లుగా ఉన్నారు. నిజానికి గ్రీన్ కో సంస్థకు.. నెక్ట్స్ జెన్ కు.. ఫార్ములా ఈ కారు రేస్ నిర్వహణకు ఎలాంటి సంబంధం లేదు. తమకు తెలియని స్పోర్టింగ్.. రిక్రియేషన్ కంపెనీని అనిల్.. మహేశ్ లు ఎందుకు స్టార్ట్ చేశారు? కేవలం స్పాన్సరర్ అవతారం ఎత్తటానికే కంపెనీని ఏర్పాటు చేశారా? తెర వెనుకేం జరిగింది? లాంటివి ఇప్పుడు సమాధానాలు రావాల్సిన ప్రశ్నలు. ఇక.. కేటీఆర్ పాత్రకు వస్తే.. పదో సెషన్ నిర్వహణకు ఎఫ్ఈవోకు 90 లక్షల పౌండ్లు చెల్లించటానికి అనుమతి కోరుతూ వచ్చిన ఫైల్ మీద కేటీఆర్ సంతకం చేశారు. దీంతో స్పాన్సరర్ బాధ్యతను కూడా పురపాలక శాఖ తలకెత్తుకుంది. ఇందుకు ఎఫ్ఈవోకు పన్నులతో కలిపి రూ.56 కోట్లు చెల్లించారు. ఇక్కడే మరో రెండు అంశాల్ని ప్రస్తావిస్తున్నారు. చెల్లింపులకు సంబంధించి మంత్రివర్గ ఆమోదంతో పాటు.. పురపాలక శాఖ చెల్లింపులు జరపాలి. కానీ.. దాంతో సంబంధం లేని హెచ్ఎండీఏ ఖాతా నుంచి ఎందుకు చెల్లింపులు జరిపారు? అన్నది మరో ప్రశ్న. అంతేకాదు.. డాలర్లలో ఒక విదేశీ సంస్థకు చెల్లింపులు చేస్తే.. అందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతుచి అనులు తీసుకోవాలి. కానీ.. అలాంటి అనుమలాంటితులు అ అనుమతులుతీసుకోకపోవటం మరో అంశంగా చెబుతున్నారు.

## డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ రూల్స్ విడుదల



న్యూఢిల్లీ : డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ - 2023 నిబంధనల అమలుకు సంబంధించిన ముసాయిదా కేంద్రప్రభుత్వం శనివారం విడుదల చేసింది. ఈ చట్టం 14 మాసాల కిందటే ఆమోదించినా నిబంధనలను ఇప్పటివరకూ రూపొందించలేదు. ముసాయిదా పై ఫిబ్రవరి 18 వరకూ ప్రజల అభిప్రాయాలను తీసుకుంటారు. డేటా సేకరించేటప్పుడు వినియోగదారులకు అందించాల్సిన నోటీసు స్వభావాన్ని ముసాయిదా నియమాలు పేర్కొంటున్నాయి. కొన్ని ప్రమాణాలకు లోబడి, ప్రభుత్వం, సంబంధిత శాఖలు సమాచారాన్ని సేకరించవచ్చునని ముసాయిదా తెలిపింది. స్టాటస్టికల్ అవసరాల కోసం సమాచార సేకరణకు మినహాయింపునిచ్చింది. పిల్లల వ్యక్తిగత సమాచారం తీసుకోవాల్సి వస్తే ముందుగా లేదా ఆన్‌లైన్‌లో తల్లిదండ్రుల సమ్మతిని తీసుకోవాలని స్పష్టం చేసింది. ముసాయిదాలో జర్నలిస్టుల భావ ప్రకటనా స్వేచ్ఛకు ఆటంకం కలిగించే కొన్ని నిబంధనలున్నాయి. వ్యక్తిగత డేటా భారత భూభాగం వెలుపలకు బదిలీ చేయబడదు. 2023లో ఉన్న చట్టంలో ఆమోదించబడిన పెనాల్టీ ప్రస్తావన ఈ ముసాయిదాలో లేదు. గరిష్టంగా జరిమానా విధించే నిబంధన ఉంది.

## ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షపై చర్యలేవీ

### కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం కోర్టు ఆదేశం



న్యూఢిల్లీ : దేశంలోని ఉన్నత విద్యా సంస్థ (హెచ్ఇఐ)ల్లో కుల వివక్షను అంతమొందించేందుకు తీసుకున్న చర్యల గురించి తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల తల్లి రాధికా వేముల, ముంబయి యువ వైద్యురాలు పాయల్ తాడ్వీ తల్లి అబేదా సలీం తడ్వీలు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిఐఎల్) శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. ఉన్నత విద్యాసంస్థల్లో సమాన అవకాశాల సెల్‌ల ఏర్పాటుకు సంబంధించి దేశంలోని అన్ని యూనివర్సిటీల నుంచి సమాచా రాన్ని సేకరించి సమర్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ని ఆదేశించింది. దీంతోపాటు కుల వివక్షకు సంబంధించి ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులొచ్చాయి, ఆ ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కూడా ధర్మాసనం ఆదేశించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్, న్యాయవాది దివా వాడేకర్ వాదనలు వినిపిస్తూ.. ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అరికట్టేందుకు సమానత్వ చట్టం-2012లోని నిబంధనలను అమలు చేయడంలో యుజిసి ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. యుజిసి నిర్లక్ష్యం వల్ల క్యాంపస్‌లలో కుల వివక్ష పెరిగి, విద్యార్థుల ఆత్మహత్యకు దారితీస్తోందని తెలిపారు. ఇందుకు సంబంధించిన కొన్ని గణాంకాలను ఉదహరించారు. ఐఐటిల్లో 2004 నుంచి 2024 వరకు 115 ఆత్మహత్యలు జరిగాయని, ఇది చాలా ఆందోళనకరమైన పరిణామమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 820 విశ్వవిద్యాలయాల్లో (సెంట్రల్/ స్టేట్ /డీమ్డ్), ఎన్ని సమాన అవకాశాల సెల్‌లను ఏర్పాటు చేశాయి? ఏర్పాటు చేస్తే ఈ కేసుల పరిస్థితేంటి? 2012లో తీసుకొచ్చిన నిబంధనల అమలుకు సంబంధించి యుజిసి పర్యవేక్షణ ఏమిటి? అని ప్రశ్నించారు. యుజిసి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. నిపుణుల కమిటీల సిఫార్సుల ఆధారంగా విద్యాసంస్థల్లో కులవివక్షను నిరోధించ డానికి కొన్ని కొత్త నిబంధనలను రూపొందించినట్లు తెలిపారు. ఆ నిబంధనల కాపీని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సున్నితమైన అంశాన్ని క్రమపద్ధతిలో పరిష్కరించాలని నొక్కి చెప్పారు. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణను నాలుగు వారాలపాటు వాయిదా వేసింది.

## చైనాలో కొత్త వైరస్ కలకలం!



బీజింగ్ : చైనాలో కొత్త వైరస్ కలకలం రేపింది. ఈ వైరస్‌ను 'మెటా న్యూమో వైరస్' (ఎంవిపి) గా పిలుస్తున్నారు. 2001లోనే దీనిని గుర్తించామని అంటున్నారు. దీని బారిన పడినవారు జలుబు, దగ్గు, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఈ వైరస్ లక్షణాలుగా వీటిని భావిస్తున్నారు. ఉత్తర చైనాలో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా వుంది. ఈ నేపథ్యంలో చైనాలో పరిస్థితులపై ఆసియా దేశాలు దృష్టి సారించాయి. కరోనాకు ఎలాంటి లక్షణాలైతే వున్నాయో ఆలాంటి లక్షణాలే ఈ వైరస్‌లో కూడా కనిపిస్తున్నాయని, రోగ నిరోధక శక్తి తక్కువగా వున్నవారు వీటి బారిన పడే అవకాశం వుందని డాక్టర్లు చెబుతున్నారు. చైనాలో వైరస్ వార్తలను నిశితంగా పరిశీలిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. 14ఏళ్లలోపు వయసు గల పిల్లల్లో హెచ్ఎంవిపి కేసులు పెరిగాయని, అంతర్జాతీయ సంస్థలతో దీనిపై నిరంతరంగా మాట్లాడుతున్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) అధికారి ఒకరు తెలిపారు. భారత్‌లో ఇప్పటివరకు ఇలాంటి కేసులేవీ లేవని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అతుల్ గోయల్ చెప్పారు.

## కూటమి నేతలు బహుమతిగా ఇచ్చిన పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన సుహాస్



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, జనవరి 5:నూతన సంవత్సర వేడుకలకు వచ్చే నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు ఎవరు బొకేలు, స్వీట్లు తేవద్దని పుస్తకాలు ,పెన్నులు, మరియు విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు తీసుకు రమ్మని పిలుపునిచ్చిన సౌమ్య పిలుపుకు విశేషంగా స్పందించిన కూటమి నేతలు బహుమతిగా ఇచ్చిన పుస్తకాలు ,పెన్నులు, మరియు ఇతర సామాగ్రి నందిగామ గురుకుల్ పాఠశాల విద్యార్థులకు తన కుమారుడు సుహాస్ చేత పంపిణీ చేయిచడం ప్రతి ఒక్క తల్లితండ్రులకు ఆదర్శనీయం.. సామాజిక సేవ చిన్నప్పటి నుండి పిల్లలకి నేర్పడం ద్వారా సమాజానికి ఒకమంచి బాధ్యత గల పౌరుడి (రాలు) ని అందించడం మన కర్తవ్యం.

# అది 'మినీ భారత్'!



దేవతల దేశంగా పిలువబడే నేల కేరళ. అంతేకాదు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా చెప్పబడే నేల. అనేక మతాలు, జాతులు, ప్రజలతో సహజీవనం చేస్తున్న సహనశీల తలం. వందశాతం సంపూర్ణ అక్షరాస్యత, సామాజిక చైతన్యంతో భాసిల్లుతున్న భూమి. చతాంబి స్వామి, శ్రీ నారాయణగురు, అయ్యన్‌కాళీ లాంటి సంఘ సంస్కర్తలు నడయాడిన నేల. ప్రగతిశీల సామరస్య పాలనలో దేశంలోనే ప్రత్యేకత సంతరించుకున్నది కేరళ. అలాంటి రాష్ట్రంలో ఆదినుంచి విద్వేష కుంపటి రగిలించాలను కుంటున్నది ఆరెస్సెస్-బీజేపీ. శబరిమల వివాదం ఒక ఎత్తయితే 'ది కేరళ స్టోరీ' వరకు అంతా అట్టర్ ప్లాపే. నిరంతరం లౌకికత్వాన్ని చాటే అక్కడి ప్రజలు ఎప్పటికప్పుడు విద్వేషపు కుట్రల్ని తిప్పి కొడుతూనే వున్నారు.అయినప్పటికీ సంఘ్ పరివార్ ఆశ చావడం లేదు. అవకాశం దొరికినప్పుడే కాదు, వీలు కల్పించు కుని మరీ విద్వేషాగ్ని రగిలి స్తున్నది. మొన్నటికి మొన్న మహారాష్ట్ర మంత్రి నితీశ్‌రాణే కేరళను 'మినీ పాకిస్థాన్' అంటూ చేసిన వ్యాఖ్య 'హిందూత్వ' పడగను మరోసారి తట్టిలేపింది. మతం పేరుతో ప్రజల్ని విభజిస్తూ పాలించాలనే వ్యూహాన్ని బహిర్గతపరిచింది. లౌకికవాదం, మత సామరస్యానికి కంచుకోట అయిన కేరళపై సంఘ్ పరివార్ చేసే విద్వేష ప్రచారాన్ని వెల్లడిచేసింది. బీజేపీకి చెందిన ఆ మంత్రి కాంగ్రెస్ అగ్రనేతలను ఉద్దేశించి 'కేరళ మినీ పాకిస్థాన్ అయినందునే వయనాడ్ నుంచి వారిద్దరు ఎంపీలుగా ఎన్నికయ్యారు' అని వ్యాఖ్యానించారు. ఒక మంత్రి ఇంకొక రాష్ట్రంపై చేసిన ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అంతరార్థమేంటి? లౌకికవాదులైన భారత ప్రజలను ఎటుతిప్పదలుచుకున్నారు కాషాయపు నేతలు. చట్టసభల్లో ప్రజాప్రతినిధిగా ఎన్నికైనవారు భారతదేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడతానని, రాగ ద్వేషాలకతీతంగా పాలన అందిస్తానని రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తారు. కానీ, మంత్రి రాణే వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాదు, మత సామరస్యానికి తీవ్ర విఘాతం కూడా. ఇలాంటివారికి మంత్రిగా కొనసాగే నైతిక హక్కు ఉందా? కేరళ రాష్ట్రం పాకిస్థాన్‌లోనే ఉన్నట్టుగా మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరం. రాణే వ్యాఖ్యలు దేనికి సంకేతమో ప్రధాని నరేంద్రమోడీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ లు సమాధానం చెప్పాలి. ఎక్కడపడితే అక్కడే బీజేపీ-సంఘ్ పరివార్ నేతలు బహిరంగ సభల్లో, సదస్సుల్లో మతోన్మాద విషాన్ని చిమ్ముతుంటే భిన్నత్వంలో ఏకత్వం రోజురోజుకూ ప్రశ్నార్థకమవుతున్నది. ఇది ఒక్క హిందువులనో, ముస్లింలనో కాదు, ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. లౌకికవాదానికి, ప్రగతిశీల సమైక్యభావనకు పర్యాయపదంగా నిలిచే కేరళపై విద్వేష వ్యాఖ్యలు సిగ్గుచేటు. కేరళ అంటేనే ప్రగతి. అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతూ దేశాన్ని ఆకర్షిస్తున్నది. ఇది సంఘ్ పరివార్‌కు అస్సలు రుచించడం లేదు. అందుకే వామపక్షాల ఏలుబడిలోని 'ఎల్‌డీఎఫ్'ను ఎదుర్కోలేక విద్వేషాలతో ప్రజల్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తున్నది.పైగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులకూ కొర్రీలు పెడుతున్నది. రాయితీలు తగ్గించి పన్నుల భారం మోపుతున్నది. కేంద్ర భారాలు, హెచ్చుతగ్గులు ఎలా ఉన్నా తమ రాష్ట్రానికి లాభమా, నష్టమా అని బేరీజు వేసుకున్న తర్వాతే అక్కడ అమలుకు సిద్ధపడుతున్నది కేరళ సర్కార్. 'కులం, మతం, జాతీయత ఆధారంగా చేసే విద్వేష ప్రసంగాలు రాజ్యాంగం ఉపదేశించిన సౌభ్రాతృత్వానికి సవాళ్లు విసరడమే కాదు, దేశ ఐక్యతనూ దెబ్బతీస్తాయి' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా గుజరాత్‌లో ఇటీవల నిర్వహించిన ఓ సదస్సులో ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవంగా చూస్తే కూడా దేశం చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉందని చెప్పడానికి ఇటీవల పార్లమెంట్‌లో అమిత్‌షా అంబేద్కర్ మీద చేసిన వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. అంతేకాదు, ఉత్తరప్రదేశ్‌లో ఈనెల పదమూడు నుంచి ప్రారంభం కానున్న మహాకుంభమేళాలో హిందూయేతరులకు దుకాణాలు కేటాయించవద్దని అఖిల భారతీయ అఖాడా పరిషత్ చీఫ్ మహంత్ రవీంద్ర పురీ వ్యాఖ్యా నించారు. 'వాళ్లు ఎక్కడబడితే అక్కడ ఉమ్మిలేస్తారు.. మూత్రం పోస్తారు. పవిత్ర మహాకుంభమేళా అపవిత్రం అయిపోతుంది.' అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ-ఆరెస్సెస్ నిలువెల్లా మతోన్మాద విషాన్ని నింపుకుని పాలన సాగిస్తోంది. ఈ విభజన సిద్ధాంతాలు, ఆర్థిక అసమానతలు, ప్రజల్ని ఐక్యంగా ఉంచలేవు. పైగా అట్టడుగువర్గాలకూ సామాజికన్యాయాన్ని అందించలేవు. తిరోగమన విధానాలకు నెలవైన మనుస్మృతిని వల్లెవేస్తూ విద్వేషవ్యాఖ్యలు చేసే వారి విషపు కోరల్ని ప్రజలే పీకి పారేయాలి.

# ఎన్నాళ్లీ మారణహోమం...



ఉధృతమైన మారణహోమంగా 2024 సంవత్సరం చరిత్రలో నిలిచిపోయినా కానీ, కొన్ని ధనిక, అత్యంత శక్తివంతమైన సంస్థలు మాత్రం ఈ మారణహోమం సాధారణమైనదే అన్న భావనతో ఉంటున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణహోమానికి పాశ్చాత్య ప్రభుత్వాలు నివారించే ప్రయత్నాలు చేపట్టడం లేదు. ప్రపంచంలో అగ్రరాజ్యం అమెరికా కూడా ఇజ్రాయెల్ రణజ్వాలలతో చలికాచుకుంటోంది. ప్రధాన స్రవంతి మీడియా సైతం గాజాలోని ఇజ్రాయెల్ మారణహోమాన్ని ప్రేక్షకునిలా చూస్తోంది. మొత్తం మీద ఏ దేశమూ ఇజ్రాయెల్‌కు యుద్ధ విరమణకు పిలుపు ఇవ్వకుండా వెనుకంజ వేస్తున్నాయి. 14 నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆపలేకుంటున్నాయి. ఆక్రమిత పాలస్తీనా భూభాగం వెస్ట్‌బ్యాంక్ నుంచి అణచివేతలను అడ్డుకోలేకుంటున్నాయి. అలాగే ఎలాంటి హెచ్చరికలు లేకుండా లెబనాన్‌లో సాగుతున్న దాడులను నిలువరించలేకుంటున్నాయి. ఈ 14 నెలల్లోనే 45,000 మంది కన్నా ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులే ఉండడం గమనార్హం. ఈ దారుణాలపై ప్రపంచ దేశాలు మౌనం పాటించడం బాధ్యతారాహిత్యమైన సంక్లిష్టతే కాదు ఎంతో నష్టదాయకం. దీనికి తోడు మరో వాస్తవ విషయం ఏమిటంటే ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులకు కావలసిన ఆయుధాలు సరఫరా చేస్తున్నది అమెరికాయే. ఇటీవల యెమెన్ నుంచి వచ్చిన హౌతీ బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకోవడానికి మొట్టమొదటిసారి థాడ్ (టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్) అనే బ్రహ్మాస్త్రాన్ని ఇజ్రాయెల్ ప్రయోగించింది. థాడ్ భారీ క్షిపణి వ్యవస్థను రూపొందించింది అమెరికాయే. దీన్ని బట్టి ఇజ్రాయెల్ మారణహోమానికి పరోక్షంగా అమెరికా ఏ విధంగా సహకరిస్తోందో తెలుస్తుంది. ఈ మారణహోమం రెండో ప్రపంచ యుద్ధకాలం నాటి బీభత్సకాండను గుర్తుకు తెస్తోందని శాంతికాముకులు ఆక్షేపిస్తున్నారు. పాలస్తీనాకు ప్రత్యేక పాత్రికేయులుగా వ్యవహరిస్తున్న ఫ్రాన్‌కెస్కా అల్బనీస్ ఇజ్రాయెల్ హత్యలకు కచ్చితమైన పదం మారణహోమమేనని వ్యాఖ్యానించారు. డిసెంబర్ 26న ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అథనామ్ ఘెబ్రోయెసెస్, ఆయన బృందం యెమెన్‌లోని సనా విమానాశ్రయం వద్ద ఉండగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరగడం అత్యంత దారుణం.దాడుల నుంచి కొన్ని మీటర్ల దూరంలోనే తప్పించుకుని వీరు బయటపడడం మానవతా వాదులందరికీ ఆందోళన కలిగించింది. యెమెన్‌లోని సనా విమానాశ్రయాన్ని ఇజ్రాయెల్ టార్గెట్ చేసుకోవడం వల్లనే ఈ సంఘటన జరిగింది. ఈ దాడిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్న దానికి ఉదాహరణ ఇది మొదటిసారి కాదు, సెప్టెంబరులో ఇజ్రాయెల్ అక్రమంగా ఆక్రమించుకున్న తన ఆక్రమిత ప్రాంతాల నుంచి తక్షణం వైదొలగాలన్న ఐక్యరాజ్య సమితి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినా ఫలితం కనిపించలేదు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలు ఏమాత్రం ఫలించని నిరుత్సాహపరిచే నిష్క్రియకు ఇది మరో తార్కాణంగా నిలిచిపోయింది. ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెతన్యాహుపై అవినీతి ఆరోపణలు కోర్టు వరకు అతన్ని దోషిగా తీసుకువచ్చినా ఆ దేశ శాసన వ్యవస్థ నుంచి ఆయనకు కొంత మినహాయింపు కనిపిస్తోంది. నెతన్యాహుపై అవినీతి, మోసం, నమ్మకద్రోహం వంటి కేసులు ఉన్నా అతడ్ని ఏమీ చేయలేకపోతున్నాయి. తనపై అవినీతి ఆరోపణలు అర్థరహితమని, తాను నిబద్ధతగల నాయకుడినని, ఇజ్రాయెల్ ప్రయోజనాల రక్షకుడినని నెతన్యాహు తన వాదాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఇజ్రాయెల్ దేశాన్ని రక్షించే క్రమంలో ఇలాంటి ఆరోపణలు చేయడమంటే సముద్రంలో నీటి చుక్కను వేయడమేనని వ్యాఖ్యానించారు. భద్రతా కారణాల దృష్టా రహస్య బంకర్‌లో ఆయన ఇటీవల విచారణకు హాజరయ్యారు. కీలకమైన యుద్ధ సమయంలో ప్రధానిగా బాధ్యతలను నిర్వహిస్తూనే విధిగా కోర్టుకు హాజరయ్యానని తన సాహసాన్ని మరోసారి చెప్పుకున్నారు. ఇజ్రాయెల్ చట్టాల ప్రకారం దోషిగా తేలినా ప్రధాని రాజీనామా చేయవలసిన అవసరం లేదు. గాజాలో ఏర్పడిన మానవతా సంక్షోభాన్ని నివారించాలంటూ భారత్ కూడా పలుమార్లు పిలుపునిచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా పాలస్తీనియన్ల సంక్షేమం కోసం 2.5 మిలియన్ డాలర్ల (రూ. 20.83 కోట్లు) సాయం విడుదల చేసింది. పాలస్తీనా శరణార్థుల కోసం పని చేసే ఐక్యరాజ్యసమితి సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ)కు భారత్ విరాళం అందజేసింది. యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎకు వార్షికంగా 5 మిలియన్ డాలర్ల సాయం అందజేస్తామని భారత్ 2018లోనే హామీ ఇచ్చింది. ఇందులో భాగంగానే 2023 24 సంవత్సరానికి సంబంధించి తొలి విడతగా 2.5 మిలియన్ డాలర్లను అందజేసింది. విద్య, వైద్యం వంటి వాటికి ఐక్యరాజ్య సమితి సంస్థ ఈ నిధులను వెచ్చించనుందని వెస్ట్‌బ్యాంక్ రామల్లాలోని భారత ప్రతినిధి తెలిపారు. పాలస్తీనాకు సహాయం అందించే అలాంటి ఐరాస సంస్థను వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్ తీర్మానించడం గర్హనీయం. పాలస్తీనా రాజ్యస్థాపనకు ఇజ్రాయెల్ వ్యతిరేకిస్తోంది. ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్ మారణహోమాన్ని నివారించడానికి చొరవ తీసుకోకుంటే మరింత అధ్వాన పరిస్థితులు ఏర్పడి మానవత్వమన్నది అసలు చిరునామా లేకుండాపోతుంది. 2024 అత్యంత విషాద ఘట్టంగా గడిచిపోయింది. ఇప్పుడీ కొత్త సంవత్సరంలోనైనా ఇజ్రాయెల్ వంటి రణపిపాస దేశాలకు తగిన ప్రాయశ్చితం కలగాలని మేధావులు కాంక్షిస్తున్నారు.

# సమ్మెబాటలోనే సమగ్ర శిక్ష ఉద్యోగులు



ఇరవయ్యవ శతాబ్దంలో వచ్చిన ఎన్నో పోరాటాల ఫలితంగా బానిసత్వం, వెట్టిచాకిరి రద్దు అయ్యాయి. తరువాత కాలంలో ఎన్నో ఉద్యమాల ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికవర్గాలు అనేక హక్కులు సాధించుకున్నారు.1991లో ఆర్థిక సంస్కరణలో భాగంగా మన దేశంలో ప్రారంభమైన లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికవర్గాల హక్కులను కాలరస్తూ, కార్పొరేట్ శక్తులకు రెడ్‌కార్పెట్ వేస్తూ, కార్మిక చట్టాలను సరళీకరిస్తూ, ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను రద్దు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించే అనేక పథకాల్లో, స్కీములలో కాంట్రాక్టు విధానం రాజ్యమేలుతుంది. ఆశ, అంగన్‌వాడి, సమగ్రశిక్ష, కెజిబివి, యుఆర్ఎస్ ఇలా అనేక విభాగాల్లో ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతి ద్వారానే నియమిస్తున్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య, జీవిత బీమా సౌకర్యం, రిటైర్మెంట్ ప్రయోజనాలు తదితర సౌకర్యాలు వీరికి ఉండవు. సర్వీస్‌లో మరణిస్తే ఉద్యోగి కుటుంబానికి భద్రతాఉండదు. ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలు ప్రారంభిస్తున్న ప్రభుత్వాలు, ఆ పథకాలు అమలు చేసే ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికి వదిలేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ ఆదర్శవంతంగా ఉండాల్సిన ప్రభుత్వాలే దశాబ్దాల కాలంగా కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను దోపిడీ చేస్తుంటే వారికి న్యాయం చేసేది ఎవరు? సమగ్రశిక్ష అభియాన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్య పథకం. దీని కింద గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో సుమారు 19,350 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. మండల వనరుల కేంద్రంలో సిసిఒలు, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్లు, మెసేంజర్లు భవిత కేంద్రాలలో ప్రత్యేక ఉపాధ్యాయులు (ఐఇఆర్‌పిలు), స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సిఆర్‌పిలు, పాఠశాల స్థాయిలో పిటిఐఎస్‌లు. కెజిబివిలో స్పెషల్ ఆఫీసర్లు, పిజిసి ఆర్‌టిలు, సిఆర్‌టిలు, పిఇటిలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎఎన్ఎంలు, డిపిఒ కార్యాలయంలో ఎపిఒలు, సిస్టం ఎనాలసిస్టులు, డిపిఒ ఆపరేటర్లు, అటెండర్లు తదితరులు సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంపై పని చేస్తున్నారు. వారికి కనీస వేతనాలు లేక, భీమా సౌకర్యం లేక రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక, ఆధునిక బానిసత్వాన్ని, వెట్టిచాకిరి అనుభవిస్తున్నారు. ఇప్పటికే వివిధ పద్ధతుల్లో వారెన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వాలు ఎన్ని హామీలు ఇచ్చినా అవి నేటికీ నీటిపై రాతలుగానే మిగిలిపోయాయి. కేంద్రంపై రాష్ట్రం, రాష్ట్రంపై కేంద్రం నెపం నెట్టుతూ సమగ్రశిక్ష ఉద్యోగుల శ్రమను దోపిడీ చేస్తున్నాయి. సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, విద్యాశాఖలో విలీనం చేసి పే స్కేల్ అమలు చేయాలని, ప్రతి ఉద్యోగి జీవిత బీమా, ఆరోగ్య బీమా కల్పించి 20 లక్షల ఎక్స్‌గ్రేషియో కల్పించాలని, సిఎం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, విధి నిర్వహనలో మరణించిన ఉద్యోగులకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలని, డిఎస్‌సి నియామకాల్లో 30% వెయిటేజ్ ఇవ్వాలని, పదవీ విరమణ బెనిఫిట్స్ కల్పించాలని గత 21 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడం విచారకరం. మరోపక్క కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయొద్దని హైకోర్టు చెప్పిందని జిఒ నెంబర్ 16 గురించి కొందరు మాట్లాడుతున్నారు. అది కేవలం కాంట్రా క్టు జెఎల్ రెగ్యులరైజేషన్ విషయంలో హైకోర్టు చెప్పిన్న తీర్పు. వారు రిటర్న్ ఎగ్జామ్ ద్వారా నియామకం కాలేరు, రోస్టర్ పాయింట్లు పాటించలేరు, రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో వారు నియమించబడ్డారు. కాబట్టి నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో హైకోర్టు ఆ తీర్పు ఇచ్చి ఉండవచ్చు. కానీ సమగ్రశిక్ష ఉద్యోగులు రాత పరీక్ష ద్వారా, రోస్టర్ కమ్ మెరిట్ ప్రకారం నియామకం అయ్యారు. అంతకు ముందు వారి స్థానాల్లో రెగ్యులర్ ఉద్యోగులు ఎవ్వరూ లేరు, కాబట్టి నిరుద్యోగులకు నష్టం లేదు. సాంకేతికంగా హైకోర్టు తీర్పు సమగ్ర శిక్ష ఉద్యోగుల సేవల క్రమబద్ధీకరణకు అడ్డంకి కాకపోవచ్చు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మోడల్ స్కూల్ వ్యవస్థను ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని నిర్వహిస్తున్నట్లు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగ, ఉపాధ్యాయులను విద్యా శాఖలో విలీనం చేసి వారి సేవలు క్రమబద్ధీకరణ చేయవచ్చు. లేక రాష్ట్రంలో ఉన్న వివిధ గురుకుల సొసైటీలవలె సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులను ఒక ప్రత్యేకమైన సొసైటీగా రూపొందించి నిర్వహించడం ద్వారా వారి సేవలు క్రమబద్ధీకరణ చేయవచ్చు. ఆర్థిక సంస్కరణల అభివృద్ధి ఫలాలు అన్నివర్గాల ప్రజలకు అందాలే కాని కొన్ని వర్గాల ప్రజలను కట్టుబానిసలుగా, వెట్టి చాకిరిలోకి నెట్టివేయరాదు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com